సూర్య www.suryaa.com
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం | 14 జూన్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 232
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ బహుళ తదియ మ.2.30, ఉత్తరాషాఢ రా.11.31 వర్జ్యం ఉ.7.20 నుంచి 8.41 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.28 నుంచి 7.12 వరకు

# మృతుల కుటుంబాలకు
# అండగా ఉంటాం

● విమానం కూలిన ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించిన ప్రధాని మోదీ ● ప్రాణాలు కోల్పోయిన 241 మంది కుటుంబాలకు సానుభూతి ● గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయరూపాణీ కుటుంబసభ్యులకు ఓదార్పు ● ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ● ప్రమాదంలో మృత్యుంజయుడిగా ఒకే ఒక్క ప్రయాణికుడు రమేష్‌తో మాటా మంతి



6 లో

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై
# సుప్రీంకోర్టులో పిటిషన్

అహ్మదాబాద్లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించి ఇద్దరు వైద్యులు సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. తక్షణమే సుమోటోగా విచారణ చేపట్టి, బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్లో విజ్ఞప్తి చేశారు.
మృతుల కుటుంబాలకు (అహ్మదాబాద్లోని బిజె మెడికల్ కాలేజీ రెసిడెంట్ వైద్యులతో సహా) ఒక్కొక్కరికి రూ.50 లక్షల మధ్యంతర పరిహారాన్ని వెంటనే ప్రకటించాలని, వెంటనే పంపిణీ చేయాలని పేర్కొన్నారు.



6 లో

## నష్టాల్లో ముగిసిన
# స్టాక్ మార్కెట్లు..

సెన్సెక్స్ 573 పాయింట్లు, నిఫ్టీ 169 పాయింట్ల చొప్పున నష్టం



5 లో

## మాతో ఒప్పందం
# చేసుకోండి

ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక



6 లో

ఇరాన్ అణు సమస్యను దౌత్య మార్గాల్లో పరిష్కరించుకునేందుకు అమెరికా కట్టుబడి ఉందని ఇప్పటికే ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## విద్యా ప్రమాణాల
# పెంపే లక్ష్యం



3 లో

● పిల్లలకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు నేర్పించాలి ● ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండాలి ● విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి ● గురుకుల పాఠశాలల సదుపాయాలు డే స్కాలర్సుకు కల్పించే అంశంపై అధ్యయనం చేయాలి ● విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

## 26 కులాలను
# బీసీలో చేర్చండి

● రాష్ట్రం విడిపోవడమే ఏపీలోని కులాలకు శాపమా?
● అన్యాయంగా ఏపీ నుండి స్థిరపడిన వారిని తెలంగాణ రాష్ట్రంలో ఓసి జాబితాలో చేర్చారు
● వారికి న్యాయం చేయకపోతే ఉద్యమం చేపడతాం ● ముమ్మారెడ్డి ప్రేమ కుమార్
● బీసీ కమిషన్ చైర్మన్ కలిసిన జనసేన నేతలు



3 లో

## తల్లికి వందనంకు
# రూ.8,745 కోట్ల సాయం

అర్హులు ఎంతమంది ఉన్నా తల్లికి వందనం సాయం అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తల్లికి వందనం పథకంపై ఉండవల్లి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టడం జరిగింది.



2 లో

● అర్హులు ఎంతమంది ఉన్నా సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది ● గత ప్రభుత్వం కంటే ఏడాదికి రూ.3,205 కోట్లు అదనంగా కూటమి ప్రభుత్వ సాయం ● ఐదేళ్లలో రూ.16వేల కోట్లు అదనంగా తల్లుల అకౌంట్లలో కూటమి ప్రభుత్వం జమ ● తల్లికి వందనం పథకంపై విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

## అంతా ఇంతే!





నవ్వుతున్నాడు సార్
అరెస్ట్ చేయమంటారా!

## 23 నుంచి ఇంటింటికీ
# 'తొలి అడుగు' విజయయాత్ర

● పార్టీ సంస్థాగత కమిటీలు త్వరగా పూర్తి చేయండి..పార్టీ కోసం పని చేసేవారికి చోటు కల్పించండి ● జూలైలో పార్టీ నేతలు, కార్యకర్తలకు నాయకత్వ శిక్షణా శిబిరాలు ● ఎమ్మెల్యేలు రోజూ పార్టీకి కొంత సమయం కేటాయించాలి ● రేపు లక్ష చోట్ల నిర్వహించే యోగా డే సన్నాహక కార్యక్రమంలో పాల్గొనండి ● తల్లికి వందనం నిధులు విడుదలతో సర్వత్రా సంతృప్తి ● వచ్చే వారమే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తాం ● ఒకే నెలలో రెండు సూపర్ - 6 పథకాలు అమలు చేసి చూపిస్తున్నాం ● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



2 లో

సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ఈ నెల 23 నుంచి నెల రోజుల పాటు కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలు వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.
ఈ కార్యక్రమంలో లీడర్ నుంచి కేడర్ వరకూ ప్రతి ఒక్కరూ విజయయాత్రలో పాల్గొనాలి.

## నేతన్నలకు వేతనాలు,
## ప్రాసెసింగ్ చార్జీలు పెంపు





2 లో

● 8 వేల కార్మికులకు ప్రయోజనం
● మంత్రి ఎస్.సవిత

వేలాది మంది నేతన్నలకు లబ్ధిచేకూర్చే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలను పెంచే కీలక నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నట్లు రాష్ట్ర బి.సి., ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమం, చేనేత మరియు టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.

## సీజీఎఫ్ నిధులు పారదర్శకంగా
# వినియోగించాలి

● టెంపుల్ టూరిజాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలి
● సచివాలయంలో ఎండోమెంటు సీజీఎఫ్ కమిటీ సమావేశంలో మంత్రి కొండా సురేఖ



3 లో

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

● 16న విచారణకు రావాల్సిందిగా నోటీసులో పేర్కొన్న ఏసీబీ
● ఫార్ములా ఈ కార్ రేసు కేసు



3 లో

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్కు ఏసీబీ నోటీసులు ఇచ్చింది.



# రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయం

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంతడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేశారని గుర్తుచేశారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని చెప్పారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం..


● పిల్లలకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు నేర్పించాలి ● ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండాలి ● విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి ● గురుకుల పాఠశాలల సదుపాయాలు డే స్కాలర్సుకు కల్పించే అంశంపై అధ్యయనం చేయాలి ● విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని... ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం వెల్లడించారు. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో ఐసీసీసీలో విద్యా శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్దీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్కు ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ఉగ్రవాదులతో కాల్పుల విరమణ ఒప్పందమా

● మావోయిస్టులతో చర్చల ప్రస్తావనే లేదు
● సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువా రెడ్డి14 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులతో చర్చలు నడిపేందుకు సిద్ధంగా ఉంది.. కానీ నక్సలైట్స్ తో చర్చలకి ముందుకు రావడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టులను ఉగ్రవాదుల కంటే దారుణంగా మోడీ సర్కార్ చూస్తుందని విమర్శలు గుప్పించారు. ఇక, కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టులో ఇంజనీర్స్ దే పాత్ర ఉందని తమకు ఏం తెలియదని అనడం సరికాదు అని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కేసీఆర్ సంపన్నమైన రాష్ట్రాన్ని కాళేశ్వరం కట్టి అప్పుల రాష్ట్రంగా మార్చారు అని ఆరోపించారు. అలాగే, ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలుపుతున్నాం.. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ఫెయిల్ అయింది.. మాజీ ముఖ్యమంత్రి ప్రమాదంలో మరణించడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోంది.. బీఆర్ ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దు అని కూనంనేని సూచించారు.

# సీజీఎఫ్ నిధులు పారదర్శకంగా వినియోగించాలి

● టెంపుల్ టూరిజాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలి ● సచివాలయంలో ఎండోమెంటు సీజీఎఫ్ కమిటీ సమావేశం ● రాష్ట్ర దేవాదాయ శాఖ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా టెంపుల్ టూరిజాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఎండోమెంటు డిపార్టుమెంటు అధికారులు ప్రధానంగా ఈ అంశంపైనే ఫోకస్ పెట్టాల్సిన అనివార్యత ఉందని మంత్రి ఉద్ఘాటించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆమె వెల్లడించారు. ఇక ఆషాఢ బోనాలు ఈ దఫా వరంగల్ భద్రకాళి టెంపుల్ లో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి పండగను, సంస్కృతిని ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నదే తమ ఉద్దేశమన్నారు. మన రాష్ట్ర ప్రజలను ధార్మిక చింతన వైపు తీసుకెళ్ళడంలో తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని చెప్పారు. దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు సీజీఎఫ్ నిధులను పారదర్శకంగా వినియోగించాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఎండోమెంటు డిపార్టుమెంటు సీజీఎఫ్ కమిటీ మీటింగు జరిగింది. ఈ సమావేశం మంత్రి సురేఖ నేతృత్వంలో జరగ్గా, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఇతర ఉన్నతాధికారులు, ఈఓలు, సీజీఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అధికారు కృషి అవసరం

రాష్ట్రంలో చిన్న చిన్న దేవాలయాల అభివృద్ధికి ఇవ్వాల్సిన నిధులపై మంత్రి కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు. దేవాలయాల అభివృద్ధికి ఈఓలు, ఆ శాఖ ఉన్నతాధికారుల కృషి అనివార్యమని మంత్రి అభిప్రాయపడ్డారు. సీజీఎఫ్ లో భాగంగా, చిన్న దేవాలయాల అభివృద్ధికి ఇవ్వాల్సిన నిధులపై మంత్రి సురేఖకు అధికారులు వివరించారు. బడ్జెట్ అనుమతులు, సీజీఎఫ్ నిధుల కోసం వచ్చిన విజ్ఞప్తుల మీద అధికారులతో మంత్రి సమగ్రంగా చర్చించారు. శుక్రవారం జరిగిన సీజీఎఫ్ సమావేశంలో రూ. 72.47 కోట్ల విలువైన, మొత్తం 297 వర్కులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఈఓ పాటించాలని పేర్కొన్నారు. సీజీఎఫ్ పనులపై క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం సరికాదన్నారు. సీజీఎఫ్ పనుల మీద రెండు రెండు సార్లు పనుల ప్రపోజల్స్ తమకు పంపకూడదన్నారు. ఏదీ ఉన్న తమకు ఒకే సందర్భంలో తెలపాలన్నారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల నుంచి ఎస్టిమేషన్స్ ఎంత వస్తే అంత తమకు పంపకూడదని, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సరైన విధంగా అంచనాలు వేయాలని సూచించారు. ఈఓలు ఫీల్డ్ లో సమగ్రంగా పరిశీలించి తగిన మేరకు అంచనాలు రూపొందించాలన్నారు.

టెంపుల్ టూరిజం సర్క్యూట్లపై కసరత్తు

ఇక రాష్ట్రంలోని ఆలయాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయాల అభివృద్ధి, ఆదాయ వనరులు పెంచేందుకు ప్రణాళికతో ముందుకెళ్ళాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. టెంపుల్ టూరిజం సర్క్యూట్లపై మరింత కసరత్తు చేయాలన్నారు. ఒక జిల్లాలోని మూడు ప్రధాన ఆలయాలను కలిపి ఒక సర్క్యూట్గా ప్రణాళికలను రూపొంది వెళ్తున్నామని, ఈ ప్రక్రియ మూడు విడతలుగా చేయాల్సి ఉంటుందన్నారు. ప్రముఖ ఆలయాలకు భక్తులు, పర్యాటకులను తీసుకెళ్లడంతో పాటు మార్గం మధ్యలో ఉన్న సందర్శక ప్రాంతాలు తిలకించేలా రూపొందిస్తున్నామన్నారు.

## తెలంగాణకు ఐదు రోజుల పాటు

# వర్ష సూచన

### వెల్లడించిన వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: నైరుతి రుతుపవనాలు మరింత విస్తరించడంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి.. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ విభాగం వెల్లడించింది. దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురవచ్చని.. గంటకు 40–50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. ఇవాళ ఉమ్మడి మహబూబ్నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండతో పాటు వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది.

హైదరాబాద్లో పలుచోట్ల వర్షం

రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్లో పలుచోట్ల వర్షం కురిసింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్నగర్, నారాయణగూడ, లక్డీకపూల్, ఖైరతాబాద్, ట్యాంక్బండ్ తదితర ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

## మరోసారి సిట్ ముందుకు ప్రణీత్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలుమార్లు ప్రణీత్రావును ప్రశ్నించిన సిట్.. తాజాగా ఈరోజు మరోసారి విచారణకు రావాల్సిందిగా నోటీసులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుల శుక్రవారం ప్రణీత్ రావు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. హార్డ్ డిస్కు ధ్వంసం అంశాలపైనే ప్రధానంగా ప్రణీత్ రావును సిట్ విచారించనుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఆదేశాలతోనే అంతా చేశామని గతంలో ప్రణీత్ రావు స్టేట్మెంట్ ఇచ్చిన నేపథ్యంలో నేటి విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేసుకు సంబంధించి గతంలోనే ప్రణీత్ రావును సిట్ అధికారులు పలుమార్లు కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలుమార్లు ప్రణీత్రావును ప్రశ్నించిన సిట్.. తాజాగా ఈరోజు మరోసారి విచారణకు రావాల్సిందిగా నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో నేడు ప్రణీత్ రావు సిట్ బృందం ముందు విచారణకు హాజరయ్యారు. హార్డ్ డిస్కు ధ్వంసంలోనూ, ఆధారాలు మాయం చేసిన అంశంలోనూ ప్రణీత్ రావు కీలకంగా వ్యవహరించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విడుదల రోజు రాత్రి ఫోన్ ట్యాపింగ్కు సంబంధించిన పరికరాలను, హార్డ్ డిస్కును ప్రణీత్ రావు ధ్వంసం చేశారు. ఎస్ఐబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓ ఆఫీస్లో హార్డ్ డిస్కును మొత్తం ధ్వంసం చేసి మూసీలో పడేశారు. ఇదే విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా.. ప్రణీత్ రావు ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగానే మూసీ నదిలో నుంచి కొన్ని హార్డ్ డిస్కును స్వాధీనం చేసుకున్నారు.

# 26 కులాలను బీసీ జాబితాలో చేర్చండి

● రాష్ట్రం విడిపోవడమే ఏపీలోని కులాలకు శాపమా? ● అన్యాయంగా ఏపీ నుండి స్థిరపడిన వారిని తెలంగాణ రాష్ట్రంలో ఓసి జాబితాలో చేర్చారు ● ఫలితంగా 11 ఏళ్లుగా విద్యా ఉద్యోగాలలో 26 కులాల వారికి అన్యాయం ● వారికి న్యాయం చేయకపోతే ఉద్యమం చేపడతాం : ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ● బీసీ కమిషన్ ఛైర్మన్ కలిసిన జనసేన నేతలు





తెలంగాణ బ్యూరో ప్రతినిధి; తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చి తెలంగాణ రాష్ట్రంలో స్థిరపడిన 26 కులాల వారిని అన్యాయంగా బీసీ జాబితా నుండి ఖుషి జాబితాలో చేర్చారని జనసేన నాయకులు అన్నారు. శుక్రవారం తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాల వారిని తిరిగి బీసీ జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషనర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ 14. 08. 2014 జీవో ఎంఎస్ నెంబర్ : 3 ద్వారా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 కులాలను బీసీ జాబితాలో నుండి తొలగించడం జరిగినది. ఈ 26 కులాల వారు ఆర్థికంగా వెనుకబడిన వారు వీరు లొ ఆటో రిక్షా కార్మికులుగ ,హమాలిలుగ, నిర్మాణ రంగ కార్మికులుగ,వీధి వ్యాపారులుగ వివిధ వృ ఎత్తులతో జీవనం సాగిస్తున్నారని , బీసీ జాబితా నుండి తొలగించడం వల్ల వీరికి ఆర్థిక ఉపాధి, ఉద్యోగాలు ,పిల్లలకు విద్యా అవకాశాలు కోల్పోయి గత 11వ సంవత్సరాలుగా వీరికి అన్యాయం జరిగిందని , ప్రస్తుతం 26 కులాలు వారు నిస్సహాయులై దయనీయ స్థితిలో ఉన్నారని కావున వీరిని తిరిగి బిసి కులాల జాబితాలో చేర్చవలసిందిగా , బీసీ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు తొలగించిన 26 కులాలకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ తరవున కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, ఏ. నాగేంద్ర, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పోలిబోయిన శ్రీనివాస్, మాధవ్ వులగం సుబ్బు, పుష్పలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఎలక్ట్రికల్), ఖైరతాబాద్ జోన్
కొటేషన్ నోటీసు
కొటేషన్ నోటీసు నెం.01/E.E. (Elect)/KZ/A.E(T)/GHMC/2025-26, తేది: 13-06-2025
పని పేరు: 30W RGB ఫ్లడ్ లైట్తో కూడిన ఆర్కిటెక్చరల్ LED డైరెక్ట్ సరఫరా, నిర్మాణం, పరీక్ష మరియు కమీషనింగ్ కోసం కొటేషన్. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ చివరి తేది మరియు సమయం : 14-06-2025 ఉ॥ 10.30 గం॥ల నుండి 17-06-2025 సా॥ 5.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ యం. ఇంద్రదీప్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఎలక్ట్రికల్), KZ, 4వ అంతస్తు, సిసి కాంప్లెక్స్, ట్యాంక్ బండ్, సెల్ నెం.9154909283. మరిన్ని వివరాలు https://www.ghmc.gov.in/ ఫోన్ నంబర్లో అందుబాటులో ఉన్నాయి: 9154909283.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఎలక్ట్రికల్), KZ, GHMC
DIPR.RO.No.3564-PP/CL/Advt/1/2025-26 , Dt: 13-06-2025

తెలంగాణ ప్రభుత్వం
ఆదిభట్ల పురపాలక సంఘం: రంగారెడ్డి జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణకై పత్రికా ప్రకటన
Lr నెం. E1/DPR/EOI/W/2025-26, తేది: 13-06-2025
ఆదిభట్ల పురపాలక సంఘం నందలి శానిటేషన్ వాహనాలకు సర్వీసింబగ్ మరియు మరమ్మత్తులు చేయుటకు ఇట్టి పనులలో అనుభవం గల ఏజెన్సీల నుండి ఆసక్తి వ్యక్తీకరణ (EOI)కై దరఖాస్తులు స్వీకరించబడును. దరఖాస్తు విలువ రూ. 5,000/-లను డి.డి. (నాన్ రీఫండబుల్) రూపంలో చెల్లించి (Infavour of Commissioner, Adibatla Municipality) ఈ దిగువన తెలిపిన అర్హతలు కలిగిన వారు పురపాలక కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరు. 1. వాహన మరమ్మతులు/నిర్వహణలో కనీసం 5 సంవత్సరాలు అనుభవం ఉండాలి. 2. ఏజెన్సీ టర్నోవర్ సర్టిఫికేట్ సమర్పించాలి. 3. ఏజెన్సీ మున్సిపల్ పరిధిలో వర్క్షాప్ కలిగి ఉండాలి. 4. ఏజెన్సీ గత 3 సంవత్సరాల నుండి IT రిటర్న్లను సమర్పించాలి. 5. సంస్థ రిజిస్టర్ అయి ఉండాలి. 6. రూ.5000/- కమిషనర్ ఆదిబట్ల మునిసిపాలిటీ పేరుతో తిరిగి చెల్లించలేని D.D. సమర్పించాలి.పైన తెలిపిన అర్హతలు కలిగిన వారు పురపాలక సంఘ కార్యాలయం నందు ఈ రోజు నుండి అనగా తేది: 13-06-2025 నుండి పొందగలరు. దరఖాస్తులు సీల్డ్ కవర్ రూపంలో స్వీకరించుటకు ఆఖరి తేది:20-06-2025న 5.00 గం॥ల వరకు. సంప్రదించు ఫోన్ నెం. 9000341204.
DIPR.RO.No.3550-DP/CL/Advt/1/2025-26 , Dt: 13-06-2025
సం/- కమీషనర్, ఆదిభట్ల మున్సిపాలిటీ

## తెలంగాణలో పేలుడు కలకలం..

### ఇద్దరికి తీవ్రగాయాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నగర పరిధిలోని అత్తాపూర్ పెట్రోల్ బంక్లో శుక్రవారం పేలుడు సంభవించింది. వెల్డింగ్ చేస్తుండగా నిప్పురవ్వలు పెట్రోల్ ట్యాంక్లో పడటంతో ఈ ఘటన జరిగింది. మెట్రో పిల్లర్ నెంబర్–136 దగ్గర పెట్రోల్ బంక్లో ఈ పేలుడు చోటుచేసుకుంది. వెల్డింగ్ చేస్తుండగా నిప్పురవ్వలు పెట్రోల్ ట్యాంక్లో పడటంతో ఈ ఘటన జరిగింది. స్థానికులు భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఈ ఘటనతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా దద్దరిల్లిపోయింది. క్షణాల్లోనే పేలుడు సంభవించి ఆ ప్రాంతమంతా పొగతో నిండిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో గాయపడిన ఇద్దరూ వెల్డింగ్ పనులు చేస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. గాయపడిన వారి వివరాలు ఇంకా తెలియరాలేదు. తక్షణమే స్థానికులు అంబులెన్స్కి సమాచారం అందించారు. గాయపడిన వారిని స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదం జరగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాద స్థలానికి ఫైర్ సిబ్బంది, పోలీసులు చేరుకున్నారు. మంటలను ఫైర్ సిబ్బంది ఆర్పివేశారు. పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. పేలుడు జరగడంతో స్థానికులను దూరంగా పంపించి వేస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. సమయానికి ఫైర్ సిబ్బంది స్పందించకపోతే పెట్రోల్ స్టేషన్ పూర్తిగా దగ్ధమయ్యేదని, పక్కనున్న భవనాలకు మంటలు వ్యాపించి భారీ ప్రాణనష్టం జరిగి ఉండేదని స్థానికులు అంటున్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నేను నగదు బ్యాగ్లతో దొరకిన దొంగను కాదు.. న్యాయమూర్తి, మీడియా సమక్షంలో 'లై డిటెక్టర్' పరీక్షలో పాల్గొందాం.. వచ్చే ధైర్యం రేవంత్కు ఉందా? అంటూ సవాల్ విసిరారు కేటీఆర్. పదే పదే విచారణలతో ప్రజా డబ్బును ఎందుకు వృథా చేస్తారు?' అంటూ ప్రశ్నించారు. ఇంటర్నెట్ డెస్క్: ఫార్ములా–ఇ కేసులో తెలంగాణ ఏసీబీ నోటీసులివ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఫార్ములా–ఇ కేసులో సోమవారం ఉదయం 10 గంటలకు దర్యాప్తుకు హాజరవుతానన్నారు. 44 కోట్ల రూపాయలు బ్యాంకు నుండి బ్యాంకుకు బదిలీ చేయబడ్డాయని, చట్టాన్ని గౌరవించే పౌరుడిగా తాను విచారణకు హాజరవుతానని కేటీఆర్ అన్నారు. అధికారులకు పూర్తిగా సహకరిస్తానని చెప్పారు. 'నేను నగదు బ్యాగ్ లతో దొరకిన దొంగను కాదు. నాతో పాటు న్యాయమూర్తి, మీడియా సమక్షంలో 'లై డిటెక్టర్' పరీక్షలో పాల్గొనే ధైర్యం రేవంత్కు ఉందా? అంటూ సవాల్ విసిరారు కేటీఆర్. పదేపదే విచారణలతో ప్రజా డబ్బును ఎందుకు వృథా చేస్తారు? అంటూ తన సోషల్ మీడియా ఎక్స్ ఖాతాలో ప్రశ్నించారు. కాగా, మాజీ మంత్రి కేటీఆర్కు ఏసీబీ నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరవుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీఆర్కు నోటీసులు జారీ చేసింది. కాగా.. ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించి గతంలో ఒకసారి కేటీఆర్ ఏసీబీ, ఈడీ ముందు విచారణకు హాజరైన విషయం తెలిసిందే. జనవరి 6న లాయర్లతో కలిసి ఏసీబీ విచారణకు వెళ్లిన కేటీఆర్ను అధికారులు అనుమతించకపోవడం తిరిగి వెళ్లిపోయారు. తిరిగి మరోసారి జనవరి 8న ఏసీబీ విచారణ హాజరయ్యారు. దీంతో దాదాపు 7 గంటల పాటు ఆయనను ఏసీబీ విచారించింది. జనవరి 9న మరోసారి విచారణకు పిలవగా.. కేటీఆర్ సమయం కోరారు. ఇంకా ఈ కేసులో మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది. కేసీఆర్ సర్కారు హయాలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేస్ నిర్వహించారు. అయితే ఇందులో రూ.55 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురు పేర్లను ఏసీబీ ఎఫ్ఐఆర్లో నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్లో చేర్చింది ఏసీబీ. ఆ తరువాత జనవరిలో ముగ్గురిని వివిధ తేదీల్లో విచారించిన ఏసీబీ.. ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించి కొంత సమాచారాన్ని సేకరించింది. మరోసారి విచారణకు హాజరుకావాల్సి ఉంటుందని కూడా ఏసీబీ చెప్పింది. అలాగే గ్రీన్కో ఏస్ నెక్స్టెన్ ఎండీ చలమలశెట్టి అనిల్కుమార్కు కూడా ప్రశ్నించింది. అయితే వీరి ముగ్గురిని విచారించి మూడు నెలలు గడిచిపోయింది కూడా. ఇప్పుడు తాజాగా రెండో సారి కేటీఆర్ను విచారించాలని ఏసీబీ నిర్ణయించింది.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

● ఫార్ములా ఈ కార్ రేసు కేసు ● 16న విచారణకు రావాల్సిందిగా నోటీసులో పేర్కొన్న ఏసీబీ





తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్కు ఏసీబీ నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న (సోమవారం) ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరవుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీఆర్కు నోటీసులు జారీ చేసింది. కాగా.. ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించి గతంలో ఒకసారి కేటీఆర్ ఏసీబీ, ఈడీ ముందు విచారణకు హాజరైన విషయం తెలిసిందే. జనవరి 6న లాయర్లతో కలిసి ఏసీబీ విచారణకు వెళ్లిన కేటీఆర్ను అధికారులు అనుమతించకపోవడం తిరిగి వెళ్లిపోయారు. తిరిగి మరోసారి జనవరి 8న ఏసీబీ విచారణ హాజరయ్యారు మాజీ మంత్రి. దీంతో దాదాపు 7 గంటల పాటు ఆయనను ఏసీబీ విచారించింది. జనవరి 9న మరోసారి విచారణకు పిలవగా.. కేటీఆర్ సమయం కోరారు. ఇక మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేస్ నిర్వహించారు. అయితే ఇందులో రూ.55 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురు పేర్లను ఏసీబీ ఎఫ్ఐఆర్లో నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్లో చేర్చింది ఏసీబీ. ఆ తరువాత జనవరిలో ముగ్గురిని వివిధ తేదీల్లో విచారించిన ఏసీబీ.. ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించి కొంత సమాచారాన్ని సేకరించింది. మరోసారి విచారణకు హాజరుకావాల్సి ఉంటుందని కూడా ఏసీబీ చెప్పింది. అలాగే గ్రీన్కో ఏస్ నెక్స్టెన్ ఎండీ చలమలశెట్టి అనిల్కుమార్కు కూడా ప్రశ్నించింది. అయితే వీరి ముగ్గురిని విచారించి మూడు నెలలు గడిచిపోయింది కూడా. ఇప్పుడు తాజాగా రెండో సారి కేటీఆర్ను విచారించాలని ఏసీబీ నిర్ణయించింది. అందులో భాగంగానే కేటీఆర్కు నోటీసులు జారీ చేసి ఈనెల 16న విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది

DBS

వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క క్రింద పేర్కొన్న గోల్డ్ OD కస్టమర్లు మా పదే పదే రిమైండర్లు చేసిన తర్వాత కూడా వారి గడువు ముగిసిన వడ్డీ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమయ్యారని మరియు అందువల్ల దీనిని నాన్-పెర్ఫార్మింగ్ ఆస్తి (NPA)గా వర్గీకరించారని తెలియజేయబడింది. రసీదు బకాయి ఉన్న రిజిస్టర్డ్ లెటర్లు ఇప్పటికే బ్యాంకులో వారి నమోదిత చిరునామాకు పంపబడ్డాయి.
పూర్తి రుణ మొత్తం / గడువు ముగిసిన మొత్తాన్ని 21.06.2025న లేదా అంతకు ముందు పరిష్కరించకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను 21.06.2025న ఉదయం 11.00 గంటలకు లేదా బ్యాంకుకు అనుకూలమైన ఏదైనా ఇతర తేదీన వేలం ద్వారా విక్రయిస్తారు, తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంకు ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫామ్ https://egold.auctiontiger.net లో బహిరంగ వేలం అమ్మకం ద్వారా బ్యాంకు పూర్తి సంతృప్తి చెందుతుంది.

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 13923998 | మదస్తు ధర్మదత్తు | ALWAL, SECUNDERABAD BRANCH | 126.40 | 104.20 |
| 13924030 | మదస్తు ధర్మదత్తు | ALWAL, SECUNDERABAD BRANCH | 120.30 | 117.30 |
| 13924599 | వప్పంగి మురళీ కృష్ణ | ALWAL, SECUNDERABAD BRANCH | 39.80 | 33.30 |
| 13923101 | యెడమ వెంకటేష్ | ALWAL, SECUNDERABAD BRANCH | 28.51 | 26.00 |

తేది : 11.06.2025
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

# ఇరాన్ ,ఇజ్రాయిల్ మధ్య ఆరని అగ్ని

తాజాగా ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసిన ఘటన మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో చోటుచేసుకుంది. ప్రపంచ దృష్టిని తనవైపు తిప్పుకున్న ఈ సంఘటన ఏమిటంటే ఇజ్రాయేల్, ఇరాన్లోని ఒక కీలకమైన అణు శక్తి కేంద్రంపై అత్యంత రహస్యంగా, సాంకేతికంగా అత్యున్నత స్థాయిలో దాడి చేయడం. ఈ దాడిలో ఇరాన్ అణు పరిశోధనలో ప్రముఖంగా ఉన్న శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు మరణించడం దిగ్భ్రాంతి కలిగించే విషయం. ఇది సామాన్య దాడి కాదు. ఇది ఒక దేశ భవిష్యత్తును మార్చివేసే స్థాయిలో, అంతర్జాతీయ రాజకీయాల రంగస్థలాన్ని కదిలించగలిగే స్థాయిలో జరిగిన చర్య. ఈ దాడి తర్వాత, మిడిల్ ఈస్ట్ అంతటా ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ప్రపంచంలో ప్రధాన దేశాలు ఈ దాడిని గమనించాయి. ఎవరు మద్దతు ఇస్తున్నారు? ఎవరు ఖండిస్తున్నారు? ఇది ప్రపంచ శాంతికి ముప్పుగా మారుతుందా? ఈ ప్రశ్నలన్నీ ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపై మార్మోగుతున్నాయి.

ఇజ్రాయేల్-ఇరాన్ మధ్య సంబంధాలు గత నాలుగు దశాబ్దాలుగా ఉద్రిక్తతలతో నిండి ఉన్నాయి. 1979లో ఇరాన్లో జరిగిన ఇస్లామిక్ విప్లవం తరువాత ఇరాన్ పాలన పూర్తిగా మతపరమైన దిశలోకి మలుపు తిరిగింది. అప్పటి నుంచి ఇరాన్ ప్రభుత్వ లక్ష్యం "ఇజ్రాయేల్ను నాశనం చేయడం" అనే స్థాయికి చేరింది.

ఇరాన్, ఇజ్రాయేల్కు వ్యతిరేకంగా పనిచేసే హమాస్, హిజ్బుల్లాహ్ వంటి సంస్థలకు సాయమందించడం మొదలుపెట్టింది. మరోవైపు, ఇజ్రాయేల్ తన భద్రతను కాపాడుకోవడానికి ఆ సంస్థల కేంద్రాలపై దాడులు చేస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో, ఇరాన్ అణు శక్తి అభివృద్ధిపై కేంద్రీకరించడం మొదలుపెట్టింది. దీనికి వ్యతిరేకంగా ఇజ్రాయేల్ ఎన్నో సార్లు గుప్త దాడులు నిర్వహించడంతో పాటు, మానవ రహిత డ్రోన్లను ఉపయోగించి శాస్త్రవేత్తలను లక్ష్యంగా చేసుకుంటూ చంపడం మొదలుపెట్టింది.

ప్రపంచ రాజకీయాల్లో దౌత్య సంబంధాలు, భూభౌతిక, సాంస్కృతిక, ఆర్థిక కారణాలతో అనేక మార్పులు జరుగుతూనే ఉన్నాయి. ఇజ్రాయేల్ మరియు ఇరాన్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న వాణిజ్య, రాజకీయ, మౌలిక సవాళ్ల కారణంగా ఈ రెండు దేశాల మధ్య తీవ్ర విరోధాలు నెలకొన్నాయి. ఇటీవల ఇజ్రాయేల్ తీసుకున్న చర్యలు, ముఖ్యంగా ఇరాన్ యొక్క న్యూక్లియర్ ప్లాంట్లపై దాడి జరిపిన సంఘటన ప్రపంచ రాజకీయాల్లో కొత్త మలుపులు తీసుకువచ్చింది. ఈ దాడి కారణాలు, ఇరాన్-ఇజ్రాయేల్ సంబంధాల వెనుక ఉన్న చరిత్ర, ఇతర దేశాలు ఈ ఘటనపై ఎలా స్పందిస్తున్నాయో విశ్లేషిస్తే, ఇది ప్రపంచ శాంతి, భద్రత, అంతర్జాతీయ విధానాలలో ఎలా ప్రభావితం చేస్తుందో స్పష్టమవుతుంది.

ఇజ్రాయేల్ న్యూక్లియర్ హతాధికారాన్ని నిరోధించేందుకు ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్పై ఆందోళనలు పెరిగాయి. అటు పాక్షిక మైత్రి ఒప్పందాలు, ఇటు గుప్తచర చర్యలు జరిగి ఉండగా, ఇటీవల ఇజ్రాయేల్ మిళితం చేసిన దాడి ఈ సమస్యను అంతర్జాతీయ దృష్టిలో మరింత తీవ్రతతో ప్రదర్శించింది.

ఇరాన్ త్వరలోనే అణు బాంబును అభివృద్ధి చేయగలదనే భయం ఇజ్రాయేల్ను వెంటాడుతోంది. ప్రపంచం దృష్టిలో ఇది ఒక పెద్ద ప్రమాదం. ఎందుకంటే ఇరాన్ ఒక మతపరమైన సిద్ధాంతంతో నడిచే దేశం. ఒకసారి అణు ఆయుధం చేతికి వచ్చినప్పుడు, అది నియంత్రణలో ఉండదు అనే భయం అనేక దేశాల్లో ఉంది.

ఇజ్రాయేల్కు అమెరికా నుంచి శక్తివంతమైన మద్దతు ఉంది. అదే సమయంలో, ఇరాన్కు చైనా, రష్యా వంటి దేశాల మద్దతు ఉండడం ఈ విషయంలో గందరగోళాన్ని పెంచుతోంది. ప్రపంచంలో రెండు శక్తి ధ్రువాలుగా నిలిచే దేశాలు అమెరికా మరియు చైనా ,ఒక్కో దేశానికి మద్దతుగా ఉండడం వల్ల ఈ ఉద్రిక్తత అంతర్జాతీయ స్థాయికి చేరింది.

ఈ దాడి తర్వాత ఇరాన్ వెంటనే హెచ్చరికలు జారీ చేసింది. ఇజ్రాయేల్పై కక్ష తీర్చుకుంటామని, అనూహ్యంగా ప్రతీకారం తీసుకుంటామని ప్రకటించింది. మిడిల్ ఈస్ట్ ప్రాంతం ఒక పెద్ద యుద్ధ రంగంగా మారే అవకాశం తలెత్తింది. ఈ దాడి తర్వాత చైనా ఇరాన్కు మద్దతుగా మాట్లాడగా, అమెరికా ఈ దాడిని "న్యాయమైన రక్షణ చర్య"గా అభివర్ణించింది. భారతదేశం సున్నితంగా స్పందించింది. ఇరాన్ మరియు ఇజ్రాయేల్ రెండింటితో వ్యాపార, రక్షణ సంబంధాలు ఉన్నందున భారత్ తటస్థంగా ఉండే మార్గాన్ని ఎంచుకుంది.

అమెరికా, భారత్ వంటి ప్రధాన దేశాలు ఈ ఘటనా క్రమానికి విభిన్న రీతుల్లో స్పందిస్తూ, తమ అంతర్జాతీయ రాజకీయ మరియు వ్యూహాత్మక ప్రయోజనాలను పరిరక్షించుకుంటున్నాయి. ఈ సాన్నిహిత్యం ప్రపంచ రాజకీయాల్లో కొత్త భూగోళ రాజకీయ కోణాలను సృష్టించవచ్చు.

ఇక ఇజ్రాయేల్-ఇరాన్ విభేదాల నేపథ్యం మరింత లోతుగా పరిశీలిస్తే, ఈ రెండు దేశాల మధ్య జరిగిన సార్వత్రిక విభేదాలు, విభిన్న సాంస్కృతిక, మతపరమైన వేరియేషన్లు, ఆర్థిక-రాజకీయ వర్గాల మధ్య ఉన్న ఆసక్తులు ఈ ఘర్షణలకు వాతావరణాన్ని సృష్టించాయి. ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్గా మారిన తర్వాత, ఇజ్రాయేల్ను ముస్లింలకు వ్యతిరేకంగా ఒక శత్రువుగా భావించింది. ఇరాన్ మిడిల్ ఈస్ట్లో తన అధికారాన్ని పెంచుకోవడానికి, ఇజ్రాయేల్ను ప్రతిబంధకంగా ఎదుర్కొనటానికి పలు విధానాలు అమలు చేసింది. ఫలితంగా, హిజ్బుల్లాహ్ వంటి గ్రూపు, హమాస్ వంటి ఉగ్రవాద సంస్థలకు సహాయం అందించి, ఇజ్రాయేల్కి భద్రతా సవాళ్లు పెరిగాయి.

ఇతర వైపు, ఇజ్రాయేల్ కూడా ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్ స్వదేశంలో అణు ఆయుధాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రయత్నించడం మిడిల్ ఈస్ట్ లో శాంతి వ్యవస్థాపనకు పెద్ద ముప్పుగా మారిందని భావించింది. ఇజ్రాయేల్ ఈ ప్రమాదాన్ని నివారించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నది. గతంలో కూడా కొన్ని సార్లు ఇరాన్లోని న్యూక్లియర్ సైట్లపై గుప్తచర్యలు, సైబర్ దాడులు జరగడం కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన దాడి ప్రపంచ రాజకీయాల్లో కీలక మార్పులు తీసుకువచ్చే అవకాశముంది. ఇజ్రాయేల్ దాడి తర్వాత, అమెరికా మద్దతు స్పష్టంగా వ్యక్తమైంది. భారతదేశం సహా అనేక దేశాలు ఈ సంఘటనను గమనించి తమ దౌత్య వ్యూహాలను పునర్విభజిస్తున్నారు. ఇరాన్ వంతున నుంచి తీవ్ర నిరసనలు, ప్రతీకార చర్యలు సంభవించే ప్రమాదం ఉంది. ఇది మిడిల్ ఈస్ట్లో భద్రతా పరిస్థితులను మరింత ఉద్రిక్తం చేసే అవకాశం ఉంది.

ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా ఈ పరిస్థితిని గమనిస్తూ తమ ఆర్థిక, సైనిక, రాజకీయ వ్యూహాలలో మార్పులు చేర్పులు చేస్తున్నారు. ఇలాంటి ఘటనా క్రమాలు గ్లోబల్ ఎకానమీ, ఇంధన సరఫరా, అంతర్జాతీయ సమ్మేళనాల్లో తీవ్రమైన ప్రభావాలు చూపే అవకాశముంది. ఈ విధంగా, ఇజ్రాయేల్-ఇరాన్ మధ్య గల వాస్తవ విభేదాలు, వాటి పరిణామాలు, ప్రపంచ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి కలిగి ఉన్నాయి. భవిష్యత్తులో కూడా ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు కొనసాగే అవకాశాలున్నాయి.

ఇజ్రాయేల్ తాజా దాడి ద్వారా ప్రపంచానికి మరోసారి బలమైన సందేశం పంపబడింది . అణు ఆయుధాల విస్తరణ ఒక్క దేశానికి మాత్రమే కాకుండా, మొత్తం మానవాళికి ముప్పు అని. ఇరాన్, ఇజ్రాయేల్ మధ్య దశాబ్దాల నుంచి కొనసాగుతున్న శత్రుత్వం ఇప్పుడు అతి ప్రమాదకరమైన దశకు చేరుకుంది. ఈ సంఘటన ఎక్కడితో మమవుతుంది అనేది చెప్పలేని ప్రశ్నగా మిగిలిపోయింది. ఇది యుద్ధానికి నాంది కావచ్చు, లేదా అంతర్జాతీయ సమాజం జోక్యంతో శాంతి చర్చలకు దారి తీసే మార్గం కావచ్చు.

ఈ సందర్భంలో, ఐక్యరాజ్యసమితి సహా అంతర్జాతీయ శాంతి పరిరక్షణ సంస్థలు తమ బాధ్యతను మరింత కఠినంగా నెరవేర్చాల్సిన అవసరం ఉంది. అణు శక్తిని శాంతికోసమే వినియోగించాలంటే, ఉగ్రవాద సంస్థల చేతికి అది చేరకుండా చూడాల్సిన బాధ్యత ప్రపంచ దేశాలపై ఉంది. ఇజ్రాయేల్, ఇరాన్ మాత్రమే కాదు, ప్రపంచం మొత్తం ఇప్పుడు ఉత్కంఠభరితంగా చూస్తోంది.

భారతదేశం లాంటి న్యాయపరమైన, మితస్థాయిలో స్పందించే దేశాలు ఈ సందర్భంలో శాంతి దిశగా చర్చలు జరిపే వేదికలుగా నిలవాలి. శాంతిని ఆకాంక్షించే దేశాల మధ్య సమన్వయాన్ని పెంచాలి. అంతర్జాతీయ రాజకీయాల్లో దేశాల తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా, మానవాళి సంక్షేమమే ప్రధాన ఆధ్యాత్మిక ధ్యేయంగా ఉండాలి.

ఈ దాడి మానవ జాతికి ఒక హెచ్చరిక. అణు ఆయుధాలతో నిండిన ప్రపంచం మన భవిష్యత్కి కాకుండా నాశనానికి దారి తీస్తుంది. ఈ సమయంలో శాంతి, సంయమనం, సహనం, సంబంధాల పునర్నిర్మాణమే మిగిలిన మార్గాలు. ఈ ఉద్రిక్తతలు శాశ్వత శాంతికి మార్గం కావాలంటే, అన్ని దేశాలు సమాన భావనతో ముందుకు రావాలి. ఒక్కో దేశం ఎగిరి పడే బాంబుకు కంటే, కలిసికట్టుగా చేసే సంభాషణ శాశ్వత శాంతికి పునాది అవుతుంది. ఇదే ఈ ఘోర సంఘటన మనకిచ్చే సందేశం.

# విమాన విషాదాలు జాతికే ముప్పు

- అహ్మదాబాద్లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం - 260 మంది మృతి
- ప్రమాదానికి పక్షి ఢీకొనడం ప్రధాన కారణం
- భద్రతా లోపాలు, మానవ తప్పిదాలపై ఆరోపణలు
- విమానాశ్రయాల శుభ్రత, పక్షి నివారణ టెక్నాలజీ అవసరం
- ప్రభుత్వ జోక్యం మరియు దృఢమైన చట్టాల అమలు అత్యవసరం



తేజస్వి
హైదరాబాద్

విమాన ప్రమాదాలు అనేవి ఆధునిక యుగంలో అత్యంత ప్రమాదకరమైన, తీవ్రమైన మానవీయ విపత్తులుగా మారాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఖచ్చితమైన నియంత్రణ వ్యవస్థలు, శిక్షణ పొందిన పైలట్లు, మరియు అభివృద్ధిచెందిన విమాన మౌలిక సదుపాయాలు ఉన్నా కూడా ఈ ప్రమాదాలు ఆగడం లేదు. ఎందుకంటే మనం ఎదుర్కొంటున్నది యంత్రాల లోపం మాత్రమే కాదు , మానవ తప్పిదాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం, వ్యవస్థల లోపాలు కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రతి విమాన ప్రమాదం వెనుక ఒక శోకం, ఒక కుటుంబ విభేదం, ఒక దేశ భద్రతాపరమైన అపరాధం దాగి ఉంటుంది. అందుకే విమాన ప్రమాదాలు జరిగే ప్రతి సందర్భం మానవాళికి ఒక గుణపాఠంగా నిలవాలి. కానీ ఇవి పునరావృతం అవుతున్నాయంటే, ఆ గుణపాఠాలు మనం గ్రహించలేకపోతున్నామన్న సంగతి స్పష్టమవుతుంది.

ఇలాంటి భయంకర పరిస్థితుల మధ్య భారతదేశంలో 2025 జూన్ 12న అహ్మదాబాద్లో చోటు చేసుకున్న విమాన ప్రమాదం మరోసారి విమాన భద్రతా వ్యవస్థలపై అనేక ప్రశ్నలు తలెత్తించేలా చేసింది. ఎయిర్ ఇండియా కు చెందిన 787-8 డ్రీమ్లైనర్ విమానం అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరిన కొన్ని నిమిషాల్లోనే కూలిపోయి 260 మందికి పైగా ప్రాణాలను హరిచిపోయింది. ఈ ఘోరమైన ఘటన దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో విద్యార్థులు, కుటుంబాలు, ప్రభుత్వ అధికారులు వంటి వివిధ వర్గాల ప్రజలు తమ జీవితాలను కోల్పోయారు. ఇది కేవలం సాంకేతిక లోపం వల్ల మాత్రమే కాదు, ఎయిర్ ఇండియా సంస్థలో ఉన్న ప్రణాళికా లోపాలు, నిర్వహణ తప్పిదాలు, భద్రతా ప్రమాణాలపై నిర్లక్ష్యం కూడా ఈ ప్రమాదానికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు.

ప్రారంభ విచారణల ప్రకారం, ఈ విమాన ప్రమాదానికి కారణంగా భావించబడిన అంశం విమాన యంత్రంలోకి పెద్ద పక్షి ప్రవేశించడం (పక్షి ఢీకొనడం) అని తేలింది. ఒక పెద్ద పక్షి విమానం ముందు యంత్రంలోకి చొరబడడంతో యంత్రం ఆగిపోయి, పక్కనే ఉన్న రెండో యంత్రం కూడా తీవ్రమైన లోపానికి గురైంది. ఇది విమానాన్ని సమతుల్యం కోల్పోయేలా చేసి భూమిపై కూలిపోవడానికి దారితీసింది. ఈ ప్రమాదానికి మూల కారణంగా భావించబడుతున్న పక్షి ఢీకొన్న అంశం పట్ల మనకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. చాలా విమానాశ్రయాల్లో తగినంత శుభ్రత పాటించకపోవడం వల్ల పక్షులు ఎక్కువగా చేరే అవకాశం ఉంది. విమానాశ్రయ పరిసరాల్లో వ్యర్థాల ఉనికిని పూర్తిగా తొలగించాలి. అంతేకాక, పక్షులను ఆకర్షించకుండా చేయడానికి శబ్ద తరంగాల వాడకం, ప్రకాశ వైపరీత్యాలను ఉపయోగించడం వంటి పద్ధతులు తీసుకోవాలి. కొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో రాడార్ పద్ధతుల ద్వారా పక్షుల కదలికలను గుర్తించి విమానాల మార్గాన్ని మార్చే చర్యలు తీసుకుంటున్నారు. భారతదేశం కూడా అలాంటి పద్ధతులను తక్షణమే అమలు చేయాలి. అందులో భాగంగా, టెక్నాలజీ ఆధారిత పక్షి నివారణ పద్ధతులు బీ సౌండ్ ఎలెక్ట్రానిక్ పంపర్లు, రాబోట్ బోర్డర్లు, డ్రోన్ ఆధారిత గమనిక వ్యవస్థలు అమలు చేయాలి.

ఈ ప్రమాదాన్ని స్మరించుకుంటే, గతంలో మన దేశంలో చోటు చేసుకున్న ఇతర విమాన ప్రమాదాలు మనముందు కనిపిస్తాయి. 2010లో మంగళూరులో జరిగిన ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ ప్రమాదంలో 158 మంది మరణించగా, 2020లో కోజికోడ్ విమాన ప్రమాదంలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. 1996లో హర్యానాలో చర్కి దాద్రీ వద్ద జరిగిన మిడ్‌ఎయిర్ కొలిజన్ ప్రమాదంలో 349 మంది మరణించడం ఇప్పటికీ విమానయాన చరిత్రలోనే అత్యంత ఘోర ప్రమాదంగా నిలిచింది. 1988లో అహ్మదాబాద్లోనే చోటు చేసుకున్న మరో ప్రమాదంలో 133 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రయాణాలన్నింటిలోనూ కనీస భద్రతా ప్రమాణాల పట్ల నిర్లక్ష్యం, మానవ తప్పిదాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి.

విమాన ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నవి మూడు అంశాలుబీ మానవ తప్పిదం, సాంకేతిక లోపం, మరియు వ్యవస్థాత్మక నిర్లక్ష్యం. పైలట్లు ఒత్తిడిలో పని చేయడం, తగినంత విశ్రాంతి లేకపోవడం, సరైన శిక్షణ అందకపోవడం లాంటి విషయాలు మన దేశంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీటితో పాటు విమానాలను సకాలంలో తనిఖీ చేయకపోవడం, కొంతమంది సంస్థలు భద్రతను తక్కువ ఖర్చుతో నిర్వహించడానికి ప్రయత్నించడం ప్రమాదాలను మరింత తీవ్రతరంగా మార్చుతున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా నిరోధించేందుకు ప్రభుత్వం, విమానయాన సంస్థలు, మరియు నియంత్రణ సంస్థలు కలిసికట్టుగా పనిచేయాలి. పైలట్లు మరియు సిబ్బందికి కఠినమైన శిక్షణ ఇవ్వడం, వారికిచ్చే మానసిక సహాయ సేవలను మెరుగుపరచడం, విమాన సాంకేతిక నిర్వహణ పట్ల స్పష్టత మరియు బాధ్యతను కలిగించడం అత్యవసరం. ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగ విమాన సంస్థలు ఒకే తరహా భద్రతా ప్రమాణాలను పాటించాలనే నిబంధనలను మరింత కఠినంగా అమలు చేయాలి. అంతేగాక, ప్రజలు కూడా తమ ప్రయాణ భద్రత గురించి చైతన్యవంతులై, సమస్యలను గుర్తించి స్పందించగల సామర్థ్యాన్ని కలిగి ఉండాలి.

ఇంకా విశ్లేషిస్తే, ఈ ప్రమాదాల్లో మునుపటి తరహాలోనే కొన్ని సమానతలు కనిపిస్తాయి. ఉదాహరణకు, 2010 మంగళూరు ప్రమాదంలో విమానం రన్వేను దాటి లోయలో పడిపోయింది. అదేవిధంగా 2020 కోజికోడ్ ప్రమాదంలో విమానం పొడి వాతావరణంలో రన్వే చివర దాటి చిందేసింది. ఇవన్నీ సమర్థవంతమైన ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్మెంట్, పైలట్ నిర్ణయాలు, మరియు వాతావరణ సమాచారంపై అవగాహన లోపాన్ని సూచిస్తున్నాయి.

ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేందుకు విమానయాన రంగం కొన్ని కీలక సంస్కరణలు చేపట్టాలి. మొదటిగా, పైలట్లు మరియు సిబ్బంది విశ్రాంతి సమయాలను గౌరవించడమే కాకుండా, మానసిక ఆరోగ్య పర్యవేక్షణను తప్పనిసరి చేయాలి. రెండవది, ఎయిర్ ఇండియా వంటి ప్రభుత్వ సంస్థలు తమ నిర్వహణ విధానాల్లో పారదర్శకత, సమర్థతను పెంచుకోవాలి. మూడవది, ప్రతి విమానం టెక్నికల్ పరిక్షలకు సంబంధించి ప్రత్యేక నివేదికలు ప్రదర్శించాలి. నాలుగవది, విమానాశ్రయాల్లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ మరియు భద్రతా గమనికల వ్యవస్థను మరింత ఆధునీకరించాలి.

ఈ సనర్భంలో భారతదేశంలో పైలట్ల పని పద్ధతులపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తరచూ డ్యూటీలో ఉండే పైలట్లు సరైన విశ్రాంతి లేక ఒత్తిడితో వ్యవహరిస్తున్నారు. వారి మానసిక స్థితిగతులను ఆరా తీసే వ్యవస్థలు లేవు. పైలట్లకు తగిన విశ్రాంతి ఇవ్వడం, షిఫ్ట్ వ్యవస్థ పటిష్టంగా అమలు చేయడం, తరచూ మానసిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అత్యవసరం. వీటితో పాటు, ప్రయాణికులు కూడా విమాన ప్రయాణానికి ముందు ఇచ్చే భద్రతా సూచనలను శ్రద్ధగా పాటించాలి.

ప్రయాణ బీమా వ్యవస్థ భారతదేశంలో ఇప్పటికీ బలహీనంగా ఉంది. మృత్యువాత పడిన ప్రయాణికుల కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంలో సంస్థలు విఫలమవుతున్నాయి. బీమా పరిమితి చాలా తక్కువగా ఉండటం, కంపెనీలు పరిహారాన్ని ఆలస్యం చేయడం వంటి అంశాలు బాధిత కుటుంబాల వేదనను పెంచుతున్నాయి. ప్రభుత్వం ప్రయాణికుల బీమాను కనీసంగా ఒక కోటి రూపాయల పరిమితితో అందించాలి. అంతేకాక, ప్రయాణికులకు బీమా సమాచారం స్పష్టంగా తెలియజేయాలి.

విమానాశ్రయాల వద్ద భద్రతా మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి. చెత్తవాళ్ల పునఃప్రవేశాన్ని అరికట్టే భద్రతా గేట్లు, సీసీ కెమెరాల నెట్వర్క్, హై ఫ్రీక్వెన్సీ పక్షి తరిమే అలారంలు తప్పనిసరి చేయాలి. అంతేకాక, టెక్నాలజీ ఆధారిత పక్షి గమనిక వ్యవస్థలు అమలులోకి తీసుకురావాలి. డ్రోన్ పరికరాలను ఉపయోగించి విమానాశ్రయ పరిసర ప్రాంతాలను గమనించి, వెంటనే ఏ మార్పులు అవసరమో అంచనా వేయగలగాలి. భద్రతను బలపరిచేందుకు విమాన సంస్థలు తమ శిక్షణా విధానాలను నవీకరించాలి. పైలట్లు, గ్రౌండ్ సిబ్బంది, నియంత్రణ కేంద్రాల్లో పనిచేసే ఉద్యోగులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ పొందాలి. అలాగే, ప్రతి విమానానికి ముందు జరిపే టెక్నికల్ తనిఖీ వ్యవస్థ మరింత ఖచ్చితంగా ఉండాలి. యంత్రాలను పూర్తిగా స్కాన్ చేసి, ఏ చిన్న లోపమైనా ముందుగానే గుర్తించే పద్ధతులు తీసుకోవాలి.

ప్రయాణికులు తమ భద్రత పట్ల అవగాహన పెంచుకోవాలి. విమానాశ్రయంలో నిర్వహించే భద్రతా డెమోలను శ్రద్ధగా గమనించడం, అత్యవసర సమయంలో ఎలా స్పందించాలో తెలుసుకోవడం అవసరం. విమానాల్లో మద్యం సేవించడం, సిబ్బందితో దురుసుగా వ్యవహరించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీసే అవకాశముంది. కనుక ప్రతి ప్రయాణికుడు ఒక బాధ్యతాయుతంగా ఉండాలి.

మొత్తానికి, ఈ అహ్మదాబాద్ విమాన ప్రమాదం మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సిన ఘటన. ఒక్క పక్షి ఢీకొనడం వల్ల వందలాది కుటుంబాలు శాశ్వతంగా విషాదంలో మునిగిపోయాయి. ఇది యాదృచ్ఛికం కాదు, ఇది మన సమాజంలోని వ్యవస్థల బలహీనత, నిర్లక్ష్యం మరియు జవాబుదారీతన లోపాన్ని ప్రతిబింబిస్తుంది. ఇప్పుడు అయినా మారాలి. విమాన ప్రయాణం సురక్షితంగా ఉండాలంటే ప్రతి వ్యవస్థలో బాధ్యత ఉండాలి. ఎయిర్ ఇండియా వంటి సంస్థలు తమ గత వైఫల్యాలపై బుద్ధి తెచ్చుకొని, భవిష్యత్తులో మరిన్ని జీవాలు కోల్పోకుండా చూడాలి.

ప్రభుత్వం ఈ విషయంలో కీలక పాత్ర పోషించాలి. నిబంధనల అమలు కఠినతరం కావాలి. విమాన ప్రయాణాల భద్రతపై ప్రత్యేక పార్లమెంటరీ కమిటీ ఏర్పరచి, వార్షికంగా సమీక్షలు నిర్వహించాలి. అంతేగాక, ప్రయాణికుల అంగీకారంతో సేవల నాణ్యతపై ప్రజా అభిప్రాయ సర్వేలు చేయడం వల్ల సంస్థలు మెరుగుపడతాయి.

ప్రభుత్వం, విమాన సంస్థలు, టెక్నాలజీ నిపుణులు, భద్రతా సిబ్బంది బీఅందరూ కలసి ఒక సమగ్ర, సమర్థవంతమైన భద్రతా వ్యవస్థను ఏర్పరిస్తేనే భవిష్యత్తులో ఈ విధమైన విషాద ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయి. ప్రతి ప్రాణం విలువైనది. ప్రతి ప్రయాణం సురక్షితంగా ఉండాలి. ప్రతి కుటుంబం తమ జనులను తిరిగి చూడగలగాలి. ఇందుకోసం మరింత కఠినమైన చట్టాలు, మరింత పటిష్టమైన వ్యవస్థలు, మరింత బాధ్యతాయుతమైన వ్యవహారాలు అవసరం. అప్పుడు మాత్రమే మన విమాన ప్రయాణం నిజమైన సురక్షిత గమ్యస్థానంగా మారుతుంది.

# దారీతెన్నూ లేని వైకాపా గమనం!

- ఓటమిని సమీక్షించి సరిదిద్దుకునే ప్రయత్నం కానరావట్లే
- ప్రజలకు దగ్గర అవ్వాల్సిన చోట వెగటు పుట్టించే వ్యాఖ్యలు
- ఈవీఎంల వల్లే ఓటమంటూ నెపం నెట్టేసే అసమంజస మాటలు
- 40 శాతం అండగా నిలచిన ఓటర్లకు కలిపించని భరోసా
- అమరావతి రాజధాని అనేదానికే తమ మ్యాండేట్ అంటున్న జనం
- అయినా అమరావతిపై విషం క్కే వ్యాఖ్యానాలు వదలని వైసీపీ నేతలు



గరిమెళ్ల రామకృష్ణ,
7569972058

రాష్ట్రంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి సంవత్సరం గడిచిపోయింది. ఈ సంవత్సర కాలంలో ఆ పార్టీ ఆలోచనలు,పనితీరు సొంత క్యాడర్ కే అసంతృప్తిని కలిగిస్తున్నాయని చెప్పక తప్పదు. పార్టీ ఓటమికి కారణాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా పార్టీ పనితీరు,విధానాలను సమీక్షించి సరిదిద్దుకునే ప్రయత్నం జరగలేదు. ఓటమికి ప్రజలు తమ విధానాలను,పాలనను ఆమోదించ నందున ఆ విధానాలను సమీక్షించుకుని, సవరించుకుని ప్రజలకు దగ్గర అవ్వాలి, ప్రజల్లో విశ్వాసం కలిగించాలి.అందుకు భిన్నంగా ఓటమికి కారణం ఈ.వి.ఎం.లు అని ప్రతిపక్షం ప్రజలకు ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు చేసిందని చెప్పడం వలనో ప్రజల్లో మరింత చులకన అవ్వడం తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు.

ప్రతిపక్ష హోదా కోసం ప్రయత్నించి,నిబంధనల ప్రకారం రాని వాస్తవం తెలిసీ సభా సమావేశాలు బహిష్కరించడమే కాకుండా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు! మరి తీర్పు వచ్చే వరకు ఒక శాసన సభ్యుని హోదాలో సమావేశాలకు హాజరై, తన నియోజకవర్గం సమస్యలనైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. సరే, సమావేశాలకు హాజరు కావడానికి తనకు భేషజం అడ్డువస్తుంది, మరి మిగిలిన పదిమంది సభ్యులు ఎందుకు హాజరు కావడం లేదు? ఈ పరిస్థితుల్లో అధికార పక్షం చూస్తూ ఊరుకుంటుందా? సమావేశాలకు హాజరు కాకపోవడం పెద్ద తప్పిదంగా, ఆ పైన హాజరు కాకుండా సంతకాలు పెట్టి జీతభత్యాలు తీసుకుం టున్నారని ఎద్దేవా చేస్తున్నారు. మరోవైపు ఎన్నుకున్న ప్రజలకు ఏం సమాధానం చెప్పాలి?? శాసన సభకు హాజరు కాకుండా తన ఛానల్,పత్రిక ద్వారా సోషల్ మీడియాలో సదరు శాసనసభ్యులు చేసే ఆరోపణలకు,విమర్శలకు విలువ ఏముంటుంది? మరో వైపు శాసన మండలి,లోక్సభ,రాజ్యసభ సమావేశాలు హాజరవుతూ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోవడం విచిత్రంగా ఉంది? వారు ఒక ప్రజాప్రతినిధిగా తమ కర్తవ్యాన్ని నిర్వహించడంలో వైఫల్యంగా ప్రజలు భావిస్తారు.

ఇక రాజధాని అమరావతి విషయానికి వస్తే కూటమి నేత చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సందర్భంలో తాము అధికారంలోకి వస్తే అమరావతే రాజధానిగా పాలన చేస్తామని స్పష్టం గా ప్రజల ముందుకు వచ్చారు.అందుకు భిన్నంగా వైకాపా తాము అధికారంలోకి వస్తే విశాఖపట్నం పాలనా రాజధానిగా పాలన సాగిస్తామని చెప్పారు.ప్రజలు తమ తీర్పులో మూడు రాజధానుల విధానాన్ని నిర్ద్వందంగా తిరస్కరించారు, అమరావతి రాజధాని అనేదానికే తమ మ్యాండేట్ ఇచ్చారు. అప్పటి అధికార వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ మూడు రాజధానుల విధానాన్ని ప్రకటించినప్పుడు ప్రజల్లో పెద్దగా వ్యతిరేకత కనబడలేదు.మూడు ప్రాంతాలకు న్యాయం జరుగుతుందన్న భావనతో ప్రభుత్వ నిర్ణయానికి ఎవరూ అడ్డు చెప్పలేదు.కానీ ఆచరణలో మూడు ప్రాంతాల వారికి మొండి చెయ్యి చూపారు. సరే, ఇప్పటికైనా తమ మూడు రాజధానుల విధానాన్ని ప్రజలు అంగీకరించలేదు కనుక హుందాగా గతంలో అమరావతినే రాజధానిగా అంగీకరించిన నేపథ్యం ఉంది కనుక తమ విధానాన్ని సవరించుకునే అవకాశం ఉంది. ఈ దిశగా సీనియర్ వైకాపా నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ గారు ప్రజల తీర్పుతో రాజధాని విషయంలో తమ విధానాన్ని సమీక్షించుకుంటామని చెప్పారు.అలాగే మరో మాజీ మంత్రి జోగి రమేష్ గారు కూడా అమరావతే రాజధానిగా ఉంటుందని,తాము అధికారంలోకి వస్తే అమరావతే రాజధానిగా ఉంటుంది,మరింత అభివృద్ధి చేస్తామని నరంగర్భంగా చెప్పారు. అయితే జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జగన్ మోహన్ రెడ్డి గారి వైఖరి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉంది. వైకాపా ఈ విషయంలో ఎటువంటి భేషజాలు పోకుండా ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలి.లేదంటే ఆ పార్టీ నుంచి మరిన్ని నిష్క్రమణలు తథ్యం!

మరో ముఖ్యమైన అంశం, అది శుభకార్యమైనా,పరామర్శ అయినా, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడానికి నిర్వహిస్తున్న సమావేశం అయినా,అది బల ప్రదర్శనకు వేదికగా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే విధానాలు పార్టీకి మేలు చేయకపోగా ప్రజల్లో మరింత వ్యతిరేకత మూటకట్టుకుంటారు. ముఖ్యమంత్రి,మంత్రులు,కూటమి నేతలు నిత్యం ప్రజల మధ్య ఉంటుంటే, వైకాపా అధినేత వారంలో నాలుగు రోజులు బెంగుళూరులో నివాసం ఉండటం కూడా పార్టీ కార్యకర్తలకు మింగుడు పడని అంశం! అసలు బెంగళూరులో ఎందుకు ఉంటున్నారో బేతాళ ప్రశ్న! .దురదృష్టవశాత్తు ఆ పార్టీలో ఇటువంటి సున్నిత అంశాల్లో కూడా సరైన సలహాలు ఇచ్చేవారు లేరు, ఇచ్చినా వినే పరిస్థితి లేదు! ప్రజాస్వామ్యంలో అధికార,ప్రతిపక్షాలు ప్రత్యర్థులే కానీ ఒకరికొకరు శత్రువులు కాదు. ఈ ప్రాథమిక సూత్రాన్ని విస్మరించి పగ,ప్రతీకారేచ్ఛతో చేసే రాజకీయం ఎల్లకాలం నడవదు. ఆ విధానాలు అవాంఛనీయం, ప్రజలకు ఆమోదయోగ్యం కూడా కాదు! స్థూలంగా వైకాపా స్వయం విధ్వంసం దిశగా వెళుతున్న సంకేతాలు సుస్పష్టం!

# జన భార(త) మ్

డా.డి.వి.జి. శంకరరావు
9440836931.

ఐక్య రాజ్య సమితి నివేదిక ప్రకారం భారత జనాభా 146 కోట్లకు చేరుకుంది.అది నలభై ఏళ్ల లో 170 కోట్లకు చేరుకుని, తర్వాత తగ్గడం మొదలుపెడుతుంది. ఎందుకంటే ప్రస్తుత జననాల రేటు స్థిరీకరణ కు అవసరమైన 2.1 కన్నా తక్కువగా 1.9 గా కొనసాగుతోంది.అలా తక్కువగా కొనసాగడం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సమస్య. కాబట్టి దాన్ని అధిగమిం చాలా, లేదా ప్రపంచంతోనే నడుస్తూ, భారత్ కూడా ' అట్టే పట్టించుకోనక్కర లేదా అన్నది ఒక కోణం.ఇప్పుడు దృష్టి పెట్టాల్సినవి రెండు ముఖ్యాంశాలు ఉన్నాయి.ఒకటి జనాభా లో 68 శాతం పని చేయగల వయస్సు వారు. అరవై నాలుగు సంవత్సరాల లోపు వారు.అందులో యువత కూడా గణనీయ సంఖ్యలో ఉన్నారు.సమగ్ర ప్రణాళికలు, అమలు తో వారిని ఉత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దవచ్చు. ఆరోగ్యం, విద్య,నైపుణ్యాలు,ఉపాధి వీలైనంత ఎక్కువమందికి చవకగా అందుబాటులో ఉంచాలి.వ్యవసాయం ,పరిశ్రమలు,పరిశోధన,సేవలు,ఉత్పాదకత రంగాలను ఆధునిక సాంకేతికత సాయంతో దేశం స్వయం సమృద్ధి సాధించడానికే కాకుండా ప్రపంచ దేశాలకు అందించే స్థాయికి తీసుకురావాలి.ప్రస్తుతం తీసికట్టుగా ఉన్న మానవ అభివృద్ధి సూచీల మెరుగుదల సాధించాలి. పెరుగుతున్న ఆర్థిక అంతరాల్ని తగ్గించే విధానాలు ఉండాలి.దేశ సంపద,ఆదాయాలు ఒక్క శాతం మంది చేతిలో నలభై శాతం ఉండడం, ఏభై శాతం మంది ప్రజలు,ఆరు శాతం సంపదతో సరిపెట్టుకోవాల్సి రావడం శుభం కాదు.సమ్మిళిత అభివృద్ధి సాధ్యం కాదు.అందుకనే సంపద పంపిణీ,పేదరిక నిర్మూలన లపై విధానాల్ని పునసమీక్షిం చుకోవడం



అవసరం. ఇక రెండో ముఖ్యాంశం.వృద్ధులు జనాభా లో ఏడు శాతం.జీవన ప్రమాణాల పెంపుతో ఆ సంఖ్య మరింత పెరుగుతుంది.వారికి సామాజిక రక్షణ కల్పించడం ప్రభుత్వాలకు బాధ్యత కనుక నూతన విధానాలతో ఆ దిశగా అడుగులు వేయాల్సి ఉంటుంది. అలాగే జననాల రేటు తగ్గినా అది దేశవ్యాప్తంగా ఒకేలా లేదు.అందుకనే దక్షిణాది రాష్ట్రాలు పిల్లల్ని ఎక్కువగా కనమని పిలుపు ఇస్తుంటే,ఉత్తరాది వారు ఎక్కువమంది తో సతమతమవుతున్నారు. పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియ కూడా దీనితో ప్రభావితమవుతోంది. ప్రాంతీయ అసమానతలు ఎక్కువ కాకుండా చూడాలి.సున్నితత్వంతో,దీర్ఘకాలిక వ్యూ హంతో డీల్ చేస్తే అధిక జనాభా దేశానికి వరం.లేదంటే పెను భారం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## యునివన్ గ్రూప్‌తో లివ్‌ప్యూర్ భాగస్వామ్యం



హైదరాబాద్ : వినియోగదారుల శ్రేయస్సుకు అంకితమైన భారతదేశంలోని ప్రముఖ మరియు అత్యంత విశ్వసనీయ కస్టమర్-కేంద్రీకృత బ్రాండ్‌లలో ఒకటైన లివ్‌ప్యూర్, భారతదేశం అంతటా దాని రిటైల్ విస్తరణను వేగవంతం చేయడానికి యునివన్ గ్రూప్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ సహకారం లివ్‌ప్యూర్ యొక్క బ్రాండ్ ఈక్విటీని బలోపేతం చేయడం మరియు దాని వినూత్నమైన, వెల్‌నెస్-కేంద్రీకృత ఉత్పత్తులను విస్తృత వినియోగదారుల స్థావరానికి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుంది, దీనికి సజావుగా ఉండే ఓమ్నిఛానల్ అనుభవం మద్దతు ఇస్తుంది.ఈ కూటమి ద్వారా లివ్‌ప్యూర్ రాబోయే 18%-%24 నెలల్లో 100 కంటే ఎక్కువ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించనుంది, మొదటి సంవత్సరంలో గుజరాత్, మహారాష్ట్ర, హైదరాబాద్ మరియు కర్ణాటక అంతటా 50o స్టోర్‌లను ప్రారంభిస్తుంది. ఈ విస్తరణ మెట్రోలు, టైర్-1, టైర్-2 నగరాలు మరియు జిల్లా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంటుంది, లివ్‌ప్యూర్ యొక్క అత్యాధునిక ఉత్పత్తులు వాటర్ ప్యూరిఫైయర్‌లు, కిచెన్ ఉపకరణాలు మరియు ఎయిర్ కూలర్‌లు విభిన్న భారతీయ గృహాలకు అందుబాటులో ఉండేలా చేస్తుంది. ఓమ్నిఛానల్ పంపిణీ మరియు రిటైల్ కార్యకలాపాలలో యూనివన్ గ్రూప్ యొక్క నైపుణ్యం ఈ ప్రతిష్టాత్మక వృద్ధిని ముందుకు తీసుకువెళుతుంది, ఆధునిక భారతీయ వినియోగదారుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది."లివ్‌ప్యూర్ ఎల్లప్పుడూ ఆవిష్కరణ మరియు వినియోగదారుల శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తుంది, వాటర్ ప్యూరిఫైయర్‌లలో అగ్రగామిగా స్థిరపడింది. కేవలం రెండు సంవత్సరాలలో, మేము వంటగది ఉపకరణాలు మరియు ఎయిర్ కూలర్లలో అగ్రశ్రేణి బ్రాండ్‌లలో ఒకటిగా కూడా స్థిరపడ్డాము," అని లివ్‌ప్యూర్ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ కౌల్ అన్నారు. "యూనివన్ గ్రూప్‌తో మా భాగస్వామ్యం భారతదేశం అంతటా మా రిటైల్ పాదముద్రను విస్తరించడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.

### 18న వస్తున్న ఐ క్యూ ఓఓ జెడ్ 10 లైట్ 5జి స్మార్ట్ ఫోన్



అధిక పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ఐ క్యూ ఓఓ జూన్ 18న ఐ క్యూ ఓఓ జెడ్ 10 లైట్ ని ప్రారంభించనుంది. ఈ పరికరంలో 50 ఎంపి సోనీ ఏఐ ప్రధాన కెమెరా, డెప్త్-బేస్డ్ ఎఫెక్ట్‌ల కోసం 2 ఎంపి సెకండరీ లెన్స్ ఉన్నాయి. ఇది రోజువారీ ఫోటోగ్రఫీ అవసరాల కోసం 5 ఎంపి ఫ్రంట్ కెమెరాతో కూడా వస్తుంది. అంతేకాకుండా, ఇమేజ్ ఎడిటింగ్ మరియు ఉత్పాదకత పనులకు సహాయపడటానికి ఇది అనేక ఏఐ -ఆధారిత సాధనాలతో అమర్చబడి ఉంటుంది. ఏఐ ఎరేస్ ఫోటోల నుండి ఎంచుకున్న అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది, అయితే ఏఐ ఫోటో ఎన్‌హాన్స్ ముఖ స్పష్టతను మెరుగుపరచడం మరియు పాత లేదా అస్పష్టమైన చిత్రాలను పునరుద్ధరించడం లక్ష్యంగా పెట్టుకుంది. పత్రాల చిత్రాలను స్పష్టమైన డిజిటల్ కాపీలుగా మార్చడానికి ఏఐ డాక్యుమెంట్ మోడ్ కూడా అందుబాటులో ఉంది.

## కెనరా బ్యాంక్ వడ్డీ రేటు తగ్గింపు

బెంగళూరు : భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన కెనరా బ్యాంక్, జూన్ 12, 2025 నుండి అమలులోకి వచ్చే విధంగా దాని ఆర్ ఎల్ ఎల్ ఆర్ ను 8.75% నుండి 8.25% కి సవరించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో లింక్డ్ లెండింగ్ రేటు లో తగ్గింపు తర్వాత, కెనరా బ్యాంక్ మొత్తం 50 బేసిస్ పాయింట్లు (వడ్డీ రేటులో 0.50% తగ్గింపు) ప్రయోజనాన్ని తన కస్టమర్లకు అందిస్తోంది. తక్కువ ఈఎంఐ ల మొత్తంతో వడ్డీ రేటు తగ్గింపు వినియోగదారులకు రుణాలు తీసుకునే అధికారాలను పెంచుతుంది మరియు ఆర్థిక వ్యవస్థలో క్రెడిట్ వృద్ధిని ప్రోత్సహిస్తుంది.

ఆర్ ఎల్ ఎల్ ఆర్ తగ్గింపుతో, అన్ని రుణాలకు కనీస వడ్డీ రేటు తగ్గించబడింది, వీటిలో ప్రముఖ రుణ ఉత్పత్తులు:గృహ రుణాలు - సంవత్సరానికి 7.90% నుండి 7.40% కి తగ్గించబడింది. వాహన రుణాలు - సంవత్సరానికి 8.20% నుండి 7.70%కి తగ్గింపుఈ రేటు తగ్గింపు రుణగ్రహీతలకు తక్కువఈఎంఐ లకు దారితీస్తుంది, కస్టమర్ భారాన్ని తగ్గిస్తుంది మరియు గృహ మరియు వాహన యాజమాన్యంలో ఎక్కువ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది. చర్య కస్టమర్-కేంద్రీకృత విధానాలపై కెనరా బ్యాంక్ యొక్క నిరంతర దృష్టిని మరియు క్రెడిట్‌ను సులభంగా పొందేలా చేయడం ద్వారా ఆర్థిక పురోగతికి మద్దతు ఇవ్వడంలో దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

### జీ తెలుగు లో ఫాదర్స్ డే ప్రత్యేక వేడుక 'హాయ్ నాన్న'





హైదరాబాద్ :అశేష ప్రేక్షకాదరణతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్, ప్రత్యేక కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ఛానల్ జీ తెలుగు. తాజాగా ఒంగోలు వేదికగా ఫాదర్స్ డే సందర్భంగా 'హాయ్ నాన్న' పేరున ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. కనుల విందుగా జరిగిన ఈ కార్యక్రమానికి యాంకర్ అర్జున్ అంబటి వ్యాఖ్యాతగా వ్యవహరించగా పలువురు జీ తెలుగు తారలు వారి వారి తండ్రులతో, పిల్లలతో కలిసి సందడి చేశారు. జీ తెలుగు ఫాదర్స్ డే స్పెషల్ ఈవెంట్ 'హాయ్ నాన్న' .ఈ కార్యక్రమంలో భాగంగా జీ తెలుగు తారలు తమ అభిమానులతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అభిమానుల కోలాహలంతోసందడిగా సాగిన ఈ కార్యక్రమంలో పలువురు నటీనటులు పాల్గొని సందడి చేశారు. బుల్లితెరపై నటనతో అలరిస్తున్న జీ తెలుగు తారలు తమ అభిమానులతో కలిసి ఫాదర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు.

### వెస్టీజ్ అష్యూర్ ప్రీమియం సువాసనల కలెక్షన్ భం




న్యూఢిల్లీ - ప్రముఖ స్వదేశీ ప్రత్యక్ష-అమ్మకాల కంపెనీలలో ఒకటైన వెస్టీజ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, వ్యక్తిగత సంరక్షణ శ్రేణి కింద కొత్త సబ్-బ్రాండ్ అష్యూర్ ప్రీమియంను ఆవిష్కరించింది. ఈ సబ్-బ్రాండ్ కింద అష్యూర్ ప్రీమియం సువాసనలను పరిచయం చేయడం అనేది వెస్టీజ్ యొక్క ఉనికి మరియు విశ్వాసాన్ని పెంచడానికి రూపొందించబడిన ప్రీమియం సువాసన విభాగంలోకి ప్రవేశించడాన్ని సూచిస్తుంది.బ్లూ (పురుషుల కోసం) మరియు అష్యూర్ ప్రీమియం అమూర్ (మహిళల కోసం). ఈ పెర్ఫ్యూమ్‌లు భావోద్వేగాన్ని రేకెత్తించడానికి మరియు శాశ్వత ముద్ర వేయడానికి రూపొందించిన టాప్, మిడిల్ మరియు బేస్ నోట్‌ల శ్రావ్యమైన మిశ్రమాన్ని అందిస్తాయి. ప్రతి పొర క్రమంగా తాజా టాప్ నోట్‌లతో ప్రారంభించి, విలక్షణమైన మిడిల్ నోట్‌లోకి మారి, దీర్ఘకాలిక బేస్ నోట్‌గా స్థిరపడుతుంది. అష్యూర్ ప్రీమియం సువాసన శ్రేణి ప్రారంభం గురించి వెస్టీజ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు వ్యవస్థాపకుడు గౌతమ్ బాలి మాట్లాడుతూ , "పర్సనల్ కేర్ కేటగిరీ కింద కొత్త సబ్-బ్రాండ్ అష్యూర్ ప్రీమియంను ప్రవేశపెట్టడం మాకు సంతోషంగా ఉంది మరియు అష్యూర్ ప్రీమియం కింద రెండు కొత్త సువాసనలను ఆవిష్కరించారు, ఇది ఈ పోర్ట్‌ఫోలియోకు గణనీయమైన అదనంగా ఉంది. ప్రాధాన్యతలు అభివృద్ధి చెందుతున్నందున, ప్రీమియం అయినప్పటికీ అందుబాటులో ఉన్న స్వీయ-సంరక్షణ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. బ్ల్యూ, అమూర్ తో, స్ఫూర్తినిచ్చే, శక్తినిచ్చే మరియు భరించే పెర్ఫ్యూమ్‌లతో మేము రోజువారీ క్షణాలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము." అని అన్నారు.

### అమెజాన్‌లో ఏసీలు రెఫ్రిజిరేటర్ల పై గొప్ప డీల్స్




అమెజాన్ లో వేసవికి అవసరమైన విస్తృతశ్రేణి ఉపకరణాలతో ఈ వేసవిలో సుఖంగా, చల్లగా ఉండండి. మంచి పనితనాన్ని చూపే ఏసీలు మొదలుకుని విద్యుత్తును ఆదా చేసే రెఫ్రిజిరేటర్ల కోసం ప్రజాదరణ పొందిన క్యారియర్, గోద్రెజ్, హాయర్, సామ్సంగ్, ఇంకా మరెన్నో బ్రాండ్ల నుండి మంచి మంచి ఉత్పత్తులను ఎంచుకోండి. హచ్ డి ఎఫ్ సి , యాక్సిస్, యస్, బ్యాంక్ ఆఫ్ బరోడా,ఆర్‌బిఎల్ , హెచ్ ఎస్ బిసి మరియు ఫెడరల్ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఈఎంఐలావాదేవీలలి పై రూ 20,000ల వరకు తక్షణ బ్యాంకు డిస్కౌంట్, రూ 3,000 వరకు కూపన్ డిస్కౌంట్లను, మరియు 18 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐల అవకాశాన్ని పొంది కస్టమర్లు ఆనందించవచ్చు. అమెజాన్ పే ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ తో షాపింగ్ చేసే కస్టమర్లకు అపరిమితమైన 5% (ప్రైమ్ కస్టమర్లు) మరియు 3% (నాన్-ప్రైమ్ మెంబర్లు) క్యాష్ బ్యాక్ తో పాటు ఉత్కంఠభరితమైన రివార్డులు లభిస్తాయి. అంతే కాక, అర్హత కలిగిన కస్టమర్లు రూ 60,000 వరకు అమెజాన్ పే లేటర్ సౌలభ్యాన్ని పొందవచ్చు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ భగ్గుమనడంతో అంతర్జాతీయ మార్కెట్లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ఈ ప్రభావం మన మార్కెట్లపై పడింది. దీంతో ప్రారంభంలోనే సెక్సెక్స్ 1000 పాయింట్లకు పైగా నష్టపోయింది. నిఫ్టీ 24,600 దిగువకు చేరింది. చివరకు రెండు ప్రధాన సూచీలు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 80,427.81 పాయింట్ల (క్రితం ముగింపు 81,691.98) వద్ద భారీ నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,354.59 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 573 పాయింట్ల నష్టంతో 81,118 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 24,473.00 వద్ద కనిష్ఠాన్ని తాకిన నిఫ్టీ చివరకు 169 పాయింట్ల నష్టంతో 24,718 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.07 గా ఉంది.

ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం.. భగ్గుమన్న చమురు ధరలు

ముడి చమురు ధరలు పెరగడం, విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కూడా మార్కెట్ సెంటిమెంటును దెబ్బతీశాయి. ముఖ్యంగా చమురు రంగ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఐటీసీ, ఎస్‌బీఐ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్‌ఫిన్‌సర్వ్, ఎటర్నల్, హెచ్‌యూఎల్ షేర్లు నష్టపోయాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, సన్‌ఫార్మా, మారుతీ సుజుకీ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.39 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,445 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఐఐఎం లక్నోతో ఇండస్ ఇండ్ బ్యాంక్ ఒప్పందం





ముంబై : ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లక్నో లోని ఎంటర్ప్రైజ్ ఇంక్యుబేషన్ సెంటర్తో ఒక అవగాహన ఒప్పందం (%వీశఖ%)పై సంతకం చేసింది, అనుకూలీకరించిన ఆర్థిక మరియు ఆవిష్కరణ-నేతృత్వంలోని మద్దతు పరిష్కారాల కలయిక ద్వారా స్టార్టప్‌లను శక్తివంతం చేయడానికి.

ఈ అవగాహన ఒప్పందం బలమైన 'బ్యాంకింగ్ మరియు బ్యాంకింగ్‌కు అతీతంగా' పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు, రంగాలు మరియు దశలలో స్టార్టప్‌లకు ఆవిష్కరణ మరియు స్థిరమైన వృద్ధిని ప్రోత్సహిస్తుంది. స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు భారత ఆర్థిక వ్యవస్థకు వారి పెరుగుతున్న సహకారాన్ని అందించడానికి ఇండస్‌ఇండ్ బ్యాంక్ యొక్క నిరంతర నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది.

నగదు నిర్వహణ సేవలు, వర్కింగ్ క్యాపిటల్ సపోర్ట్ మరియు క్రెడిట్ సౌకర్యాలతో సహా అనుకూలీకరించిన బ్యాంకింగ్ పరిష్కారాలను అందించడం ద్వారా వివిధ దశలు మరియు రంగాలలో భారతీయ స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం ఈ అవగాహన ఒప్పందం లక్ష్యం - వారు తమ ఆర్థిక కార్యకలాపాలను ఎక్కువ సామర్థ్యంతో నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. అదనంగా, స్టార్టప్‌లు ఇండస్‌ఇండ్ బ్యాంక్ యొక్క విస్తృతమైన నెట్‌వర్క్ మరియు వ్యూహాత్మక పర్యావరణ వ్యవస్థ భాగస్వామ్యాలకు ప్రత్యేక ప్రాప్యతను పొందుతాయి, అవి దృశ్యమానతను మెరుగుపరచడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి మరియు ఆవిష్కరణ మరియు స్కేలబుల్ వృద్ధిపై దృష్టి పెట్టడానికి

## కైనెటిక్ గ్రీన్ 2-వీలర్ బిజినెస్ ప్రెసిడెంట్ గా జయప్రదీప్ వాసుదేవన్



పూణే : కైనెటిక్ గ్రీన్ ఎనర్జీ అండ్ పవర్ సొల్యూషన్స్ లిమిటెడ్, భారతదేశంలో ఎలక్ట్రిక్ టూ మరియు త్రీ వీలర్ల ప్రముఖ తయారీదారు, తన ఎలక్ట్రిక్ టూ వీలర్ బిజినెస్ ప్రెసిడెంట్ గా శ్రీ జయప్రదీప్ వాసుదేవన్ ను నియమించినట్లు ప్రకటించడం ఆనందంగా ఉంది. ఆటోమొబైల్ రంగంలో 25 సంవత్సరాలకు పైగా అనుభవాన్ని కలిగిన శ్రీ జయప్రదీప్ వాసుదేవన్, వ్యూహాత్మక నాయకత్వం, వ్యాపార అభివృద్ధి, సంస్థ పురోగతి మరియు విభిన్న ఆటోమోటివ్ ఓఈఎం లతో కూడిన వాణిజ్య కార్యకలాపాలపై విశేష నైపుణ్యం కలిగి ఉన్నారు.

శ్రీమతి సులజ్జా ఫిరోడియా మోట్వానీ, వ్యవస్థాపకురాలు మరియు సీఈఓ, కైనెటిక్ గ్రీన్ ఇలా పేర్కొన్నారు, "మన ప్రయాణంలో ఈ కీలకమైన మార్పుల దశలో జేపీ కైనెటిక్ గ్రీన్‌లో చేరినందుకు మేము ఎంతో ఉత్సాహంగా ఉన్నాం. మేము మా నాయకత్వాన్ని విస్తరిస్తున్న తరుణంలో, ఆయనకున్న విస్తృత అనుభవం, లోతైన పరిశ్రమ అంతర్దృష్టి, వినియోగదారులపై దృష్టి సారించిన దృక్పథం మరియు కేంద్రీకృత అమలు సామర్థ్యం మాకు అమూల్యమైనదిగా నిలవనుంది. జేపీ మా ద్విచక్ర వాహన వ్యాపారాన్ని ముందుండి నడిపిస్తూ, మా ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో ప్రభావాన్ని మరింత విస్తరించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. భారతదేశంలోని ఎలక్ట్రిక్ వ్యక్తిగత రవాణా విభాగంలో అగ్రస్థానంలో నిలవాలన్న మా లక్ష్యాన్ని సాధించగలమన్న పూర్తి నమ్మకంతో ముందుకు సాగుతున్నాము." అన్నారు.

జయప్రకాశ్ మాట్లాడుతూ "కైనెటిక్ గ్రీన్‌లో చేరటం మరియు దాని ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన వ్యాపారాన్ని ముందుండి నడిపించేందుకు నాకు గౌరవంగా మరియు ఆనందంగా ఉంది. ఈ బ్రాండ్ సమృద్ధిగల వారసత్వాన్ని కలిగి ఉండడమే కాక, భారతదేశ ప్రజలకు వినూత్నమైన, స్థిరమైన ఎలక్ట్రిక్ మొబిలిటీ పరిష్కారాలను అందిస్తూ నేటికీ ప్రాముఖ్యతను కొనసాగిస్తోంది. నెట్-జీరో ఇండియా దిశగా దేశం సాగుతున్న తరుణంలో, కైనెటిక్ గ్రీన్ దాని ప్రయాణంలో కీలక పాత్ర పోషించనుందని నాకు విశ్వాసం ఉంది. వినియోగదారుల కేంద్రీకరణకు ప్రాధాన్యత ఇస్తూ, సమర్థవంతమైన పంపిణీ నెట్‌వర్క్, మరియు గ్లోబల్ స్టాండర్డ్స్‌కు తగిన నాణ్యమైన ఉత్పత్తుల ద్వారా కంపెనీ ద్విచక్ర వాహన వ్యాపార వృద్ధికి నేనూ నా పూర్తి కట్టుబాటుతో తోడ్పడతాను." అన్నారు.

## విశాఖలో అడ్వాన్స్ డ్ క్యాన్సర్ కేర్ బ్లాక్ నకు శంకుస్థాపన

### 500 కోట్లు చేసిన ఐసిఐసిఐ బ్యాంక్, టాటా మెమోరియల్ సెంటర్




విశాఖపట్నం: టాటా మెమోరియల్ సెంటర్‌తో (టీఎంసీ) కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ (హెచ్‌బిసిహెచ్‌ఆర్‌సి)లో కొత్త భవంతి నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఐసీఐసీఐ బ్యాంక్ ప్రకటించింది.సుమారు 3.9 లక్షల చ.అ. విస్తీర్ణంలో, అత్యుత్తమ మెడికల్ టెక్నాలజీతో ఏర్పాటయ్యే ఈ అధునాతన కేంద్రం నిర్మాణానికి రూ. 550 కోట్ల పైగా మొత్తానికి కమిట్‌మెంట్‌తో ఐసీఐసీఐ బ్యాంకు నిధులను సమకూరుస్తోంది.

తూర్పు భారతదేశంలోనే అత్యుత్తమ స్పెషలైజ్డ్ క్యాన్సర్ చికిత్సా కేంద్రాల్లో ఒకటిగా నిల్చేలా రూపొందిస్తున్న ఈ కొత్త భవనంలో 215 పైగా పడకలు ఉంటాయి. అన్ని అనుమతులకు లోబడి 2027 నాటికి ఇది పూర్తవుతుందని అంచనా. ఐసీఐసీఐ బ్యాంక్ సీఎస్ఆర్ విభాగమైన ఐసీఐసీఐ ఫౌండేషన్ ఫర్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ దీన్ని అమలును పర్యవేక్షిస్తుంది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ బాత్రా, టాటా మెమోరియల్ సెంటర్ (ముంబై) డైరెక్టర్ డా. సుదీప్ గుప్తా సమక్షంలో ఐసీఐసీఐ బ్యాంక్ చైర్మన్ %వీత%. ప్రదీప్ కుమార్ సిన్హా కొత్త భవనం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఇతర ప్రముఖుల సమక్షంలో ఎన్ కె . రావు ఆడిటోరియంను కూడా సిన్హా ప్రారంభించారు. కొత్త ఆడిటోరియంనకు మౌలిక సదుపాయాలు, ఎక్విప్‌మెంట్‌పరంగా %వీజ%కి ఐసీఐసీఐ ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించింది.

"దేశీయంగా కీలక ఆరోగ్యసంరక్షణ మౌలిక సదుపాయాలను పటిష్టపర్చాలన్న మా లక్ష్యానికి అనుగుణంగా క్యాన్సర్ కేర్ విషయంలో టిఎంఐఎంసి తో చేతులు కలపడం మాకు ఎంతో గర్వకారణమైన విషయం. అవసరార్థులకు అత్యంత నాణ్యమైన వైద్య సంరక్షణను అందుబాటులోకి తేవాలన్న మా నిబద్ధతకు ఈ ప్రాజెక్టు నిదర్శనంగా నిలుస్తుంది. తూర్పు కారిడార్‌లో శిశు మరియు రక్త క్యాన్సర్‌కి సంబంధించి అతి పెద్ద ప్రాజెక్టుల్లో ఇది కూడా ఒకటిగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్, సమీపాన ఉన్న తూర్పు రాష్ట్రాల్లోని పేషంట్లకు సేవలందించేందుకు ఉపయోగపడుతుంది. పెరుగుతున్న క్యాన్సర్ చికిత్స అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది" అని ఐసీఐసీఐ బ్యాంక్ చైర్మన్ . ప్రదీప్ కుమార్ సిన్హా తెలిపారు.

### తరాల మధ్య బంధాల బలోపేతం : హెల్ప్ ఏజ్ ఇండియా నివేదిక

హైదరాబాద్ :ప్రపంచ వృద్ధులవేధింపుల నివారణ అవగాహన దినోత్సవం (జూన్ 15) సందర్భంగా, హెల్ప్ ఏజ్ ఇండియా 'వృద్ధాప్యంపై నేటి తరపు దృష్టికోణం %ు%అవగాహనలను అర్థం చేసుకోవడం' పేరిట సిద్ధం చేసిన నివేదిక (ఇండియా ఇంటర్‌జనరేషనల్ బాండ్స్ నివేదిక)ను విడుదల చేసింది. ఇది వినూత్నమైన మొట్టమొదటి జాతీయ అధ్యయనం.నివేదికను విడుదల చేసిన అనంతరం అనంతరం, ప్రభుత్వం, సమాజం, విద్యా మరియు మీడియా భాగస్వాములతో ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లోచర్చాగోష్ఠిని నిర్వహించారు.

ఈ జాతీయ అధ్యయనం 10 మెట్రో, నాన్-మెట్రో నగరాల్లో (ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్, కాన్పూర్, నాగ్‌పూర్ మరియు మధురై) నిర్వహించారు. ఇది సెక్షన్ బి మరియు సి మరియు పట్టణ గృహాలకు చెందిన యువత, వృద్ధులతో సమీక్షను నిర్వహించింది. ఇది పట్టణ భారతదేశంలో యువత, పెద్దల మధ్య అవగాహన, పరస్పర చర్యలు, భావోద్వేగ గతిశీలతను అన్వేషించేందుకు సకారాత్మక ఫోకస్ గ్రూప్ చర్చలతో పరిమాణాత్మక అంశాన్ని కలిపింది.

ఈ సమీక్షకు 5798 మంది ప్రతిస్పందించగా, వీరిలో యువత (18-30 సంవత్సరాలు) - 70%, వృద్ధులు (60ఏళ్లు మరియు ఆ పై వయస్సు ఉన్నవారు)- 30% ఉన్నారు. ఈ అధ్యయనం పట్టణ భారతదేశంలో తరాల మధ్య సంబంధాల భావోద్వేగాలు, సంబంధం మరియు మానసిక అంశాలను అర్థం చేసుకోవలసిన తక్షణ అవసరాన్ని సూచిస్తుంది.

"ఈ నివేదిక ఒక ఉత్సాహభరితమైన ధృవీకరణ, సకాలంలో జాగృత పరిచే పిలుపు రెండింటినీ అందిస్తుంది. భారతదేశంలో పెద్దలు, కుటుంబ సంబంధాల పట్ల గౌరవం లోతుగా గౌరవించబడుతున్నప్పటికీ - 86% మంది పెద్దలు విలువైనదిగా భావిస్తున్నట్లు %-%అంతర్గతంగా నిశ్శబ్దంగా, మరింత ఆందోళనకరంగా తెగిపోయిన సంబంధాలు ఉన్నాయి. చాలా మంది పెద్దలు ఇప్పటికీ భావోద్వేగపరంగా దూరంగా, వినబడనట్లు లేదా అర్థవంతమైన ఎంగేజ్‌మెంట్ నుంచి తాము మినహాయించబడినట్లు భావిస్తున్నారు. 'మనకు ప్రణాళిక గురించి చెప్పలేదు, అడగలేదు' వంటి వ్యక్తీకరణలు అవగాహన-ఆచరణ అంతరాన్ని ప్రతిబింబిస్తుండగా, ముందుగా దాన్ని పరిష్కరించాలి. మనం నిజంగా మన పెద్దల మాట వింటున్నామా- లేదా మనం పెద్దల మాట వింటున్నట్లు ప్రవర్తిస్తున్నామా? భారతదేశంలో ప్రత్యేకమైన జనాభా ప్రయోజనంతో ముందుకు సాగుతున్నప్పుడు - ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభా, వేగంగా పెరుగుతున్న వృద్ధుల విభాగానికి నిలయంగా ఉంది. యువత లేదా దీర్ఘాయువు డివిడెండ్‌కు మించి వయస్సు-సమ్మిళిత సమాజాన్ని మనం నిర్మించాలి. నిజమైన అవకాశం 'ఇంటర్‌జెనరేషనల్ విలువ'శక్తిని అన్‌లాక్ చేయడంలో ఉంది. తరతరాలుగా ఉద్దేశపూర్వక సహకారం ద్వారా- సంరక్షణ, డిజిటల్ అక్షరాస్యత, జీవితకాల అభ్యాసం, స్వచ్ఛంద సేవలో- మనం వృద్ధాప్యాన్ని ఒంటరితనం దశ నుంచి భాగస్వామ్య ప్రయోజనంగా మార్చగలము. ఇక్కడ తరాలను సామీప్యతలో మాత్రమే కాకుండా, దృష్టి మరియు సహ-సృష్టిలో వారధి చేస్తారు" అని హెల్ప్ ఏజ్ ఇండియా సీఈఓ రోహిత్ ప్రసాద్పేర్కొన్నారు.

### ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నుంచి 'ఉజ్జీవన్ రివార్డ్స్'

బెంగళూరు ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఉజ్జీవన్ రివార్డ్స్ ను ఈ రోజు ప్రకటించింది, తమ వివిధ డిజిటల్ లావాదేవీల పై కస్టమర్లకు బహుమానాలు అందచేయడానికి రూపొందించబడిన బహుళ-అంచెల వ్యవస్థ ఇది. ఈ కార్యక్రమంతో, ఉజ్జీవన్ ఎస్ఎఫ్ బి ఆకర్షణీయమైన మరియు వ్యక్తిగత ప్రయోజనాలను అందచేయడం ద్వారా కస్టమర్ల ప్రమేయం మరియు అనుభవాన్ని మరింత విస్తృతం చేసే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఉజ్జీవన్ ఎస్ఎఫ్ బి అడ్వాంటేజ్ క్లబ్ తో భాగస్వామం చెందింది, ఉజ్జీవన్ ఎస్ ఎఫ్ బి కస్టమర్ల కు విధేయతతో కూడిన పరిష్కారాలను అందించడానికి తమ వినూత్నమైన విధానానికి ప్రసిద్ధి చెందిన సంస్థ.

హితేంద్ర ఝా, హెడ్ రిటైల్ లయబిలిటీస్, మాట్లాడుతూ : "మా కస్టమర్లకు ఉన్నతమైన విలువ మరియు అనుభవాన్ని అందించడానికి ఉజ్జీవన్ రివార్డ్ మా ప్రయాణంలో ఒక గణనీయమైన ముందడుగు. కస్టమర్ మరియు మా బ్రాండ్ మధ్య వారి మద్దతును గుర్తించడం మరియు ప్రశంశించడం ద్వారా ఒక శక్తివంతమైన ఉద్వేగభరితమైన కనక్షన్ ను రూపొందించడంలో కార్యక్రమం సహాయపడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా, మా కస్టమర్ ప్రాధాన్యతల నుండి విలువైన అభిప్రాయాలను సేకరించడం ద్వారా బ్యాంక్ లో డిజిటల్ మరియు ఆర్థిక చేరికను ప్రోత్సహించడంలో మా ప్రయత్నాలను మేము మరింత వేగవంతం చేసే లక్ష్యాన్న కలిగి ఉన్నాము." అన్నారు.

## అంతర్జాతీయ మార్కెట్లపై ఐవిఎఫ్ దృష్టి



హైదరాబాద్- భారతదేశంలో అత్యంత సరసమైన మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న సంతానోత్పత్తి సంరక్షణ ప్రదాతలలో ఒకటైన యెల్లో ఫెర్టిలిటీ %ు% ఐవిఎఫ్ , 2030 నాటికి తన పాదముద్రను 100 కేంద్రాలకు విస్తరించాలనే ప్రతిష్టాత్మక ప్రణాళికను ప్రకటించింది. భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఆశావహులైన తల్లిదండ్రులకు అధిక-నాణ్యత, సరసమైన సంతానోత్పత్తి సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, భారతదేశంలో అతిపెద్ద మరియు అత్యంత విశ్వసనీయ ఐవిఎఫ్ నెట్‌వర్క్‌గా మారాలనే బ్రాండ్ లక్ష్యంలో ఈ చొరవ భాగం. యెల్లో ఫెర్టిలిటీ ఐవిఎఫ్ ప్రతినిధి మాట్లాడుతూ, "మేము మా కేంద్రాలను విస్తరించడం మాత్రమే కాదు, మేము సంతానోత్పత్తి చికిత్సకు ప్రాప్యతను పెంచుతున్నాము మరియు లక్షలాది జంటలకు ఆశను పెంచుతున్నాము. నాణ్యమైన సంతానోత్పత్తి సంరక్షణ ఒక ప్రత్యేక హక్కు కాకూడదనే ఒకే నమ్మకంలో మా విస్తరణ ప్రణాళిక పాతుకుపోయింది, కానీ ఒక హక్కు. మా రోగి-ముందు విధానం, సరసమైన సంతానోత్పత్తి చికిత్స మరియు భరించగలిగే సామర్థ్యం మా పనితీరు యొక్క ప్రధాన అంశం మరియు ఈ విస్తరణ ప్రణాళికతో మేము తక్కువ సేవలందిస్తున్న ప్రాంతంలో మా వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నామ-ు"అన్నానరు.

# ఆన్‌లైన్ ఆర్థిక అక్షరాస్యత వేదికను ప్రారంభించిన షిన్ ఈ



హైదరాబాద్ 5: విద్యార్థులు మొదలు వర్కింగ్ ప్రొఫెషనల్స్ వరకు ఆర్థిక విద్య (ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్)ను ఆకర్షణీయంగా, ఆచరణాత్మకంగా అందుబాటులోకి తీసుకురావడానికి షిన్ ఈ ఆధ్వర్యంలో ఒక అద్భుతమైన ఆన్‌లైన్ ఆర్థిక అక్షరాస్యత వేదిక షిన్ వర్సిటీ ని ప్రారంభించింది. నగరంలోని మెర్క్యూర్ హోటల్ వేదికగా గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విప్లవాత్మక ఫిన్‌వర్సిటీని ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవానికి తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ జగదీశ్వర్, ఐఎఎస్ (రిటైర్డ్) సహా పలువురు గౌరవనీయ అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ., నేటి ప్రపంచంలో ఆర్థిక అక్షరాస్యత ప్రధానమైన అంశమని అన్నారు. మనం మరింత ఛ్లినం, సాధికారత కలిగిన జనాభా కోసం ప్రయత్నిస్తున్నందున ఆర్థిక అవగాహనను ప్రోత్సహించడం చాలా ముఖ్యం. ఆర్థిక స్వాతంత్ర్యం అందరికీ అందుబాటులో ఉండే భవిష్యత్తును నిర్మించడానికి ఈ ఫిన్‌వర్సిటీ వంటి కార్యక్రమాలు చాలా ముఖ్యమైనవని పేర్కొన్నారు. అనంతరం షిన్ ఈ దార్శనిక వ్యవస్థాపకురాలు బ్లెసిడా బెన్నీ.. యువతతో పాటు నిపుణులలో ఆర్థిక అక్షరాస్యతలో గణనీయమైన అంతరాన్ని వెల్లడించారు. ఆర్థిక విద్యపై తనకున్న అవగాహన ఈ క్లిష్టమైన అంతరాన్ని తగ్గించడానికి పరిష్కారాన్ని అభివృద్ధి చేసే లక్ష్యాన్ని ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో ఆన అభిప్రాయాలను పంచుకున్న బ్లెసిడా బెన్నీ.. "ఆర్థిక అక్షరాస్యత కేవలం నైపుణ్యం మాత్రమే కాదు..ఇదొక తప్పనిసరి అవసరం. ఫిన్‌వర్సిటీతో రాబోయే రెండు సంవత్సరాలలో 20 లక్షల మందికి డబ్బుతో మమేకం చేస్తూ వారి ప్రాథమికంగా లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక నైపుణ్యాలతో సాధికారత కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం అని వివరించారు. ఈ కార్యక్రమంలో నటులు శ్రీ తేజ్, అభిలాష్ శంకర, ప్రఖ్యాత గాయకుడు లక్ష నాయుడు, జబర్దస్త్ ఆర్టిస్టులు తదితర సెలబ్రెటీలు సందడి చేశారు.



# సంయమనం పాటించండి

### ఇరాన్-ఇజ్రాయెల్ దేశాలకు భారత్ సందేశం

న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం తెల్లవారుజామున ఇరాన్ అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకరదాడులు చేసింది. ఇరాన్లో 100 లక్ష్యాలను ఇజ్రాయెల్ ఎంచుకుంది. ఒకేసారి 200 యుద్ధ విమానాలు ఎటాక్ చేశాయి. అంతే ఇరాన్ భారీ నష్టాన్ని ఎదుర్కొంది. ఇరాన్లో అత్యంత శక్తివంతమైన టాప్ కమాండర్స్తో పాటు అణు శాస్త్రవేత్తలు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. 100 డ్రోన్లను ఇజ్రాయెల్ మీద ప్రయోగించింది. డ్రోన్ దాడులను ఇజ్రాయెల్ తిప్పికొడుతోంది. ఇక పశ్చిమాసియాలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై భారత్ స్పందించింది. ఇరు దేశాలతో మంచి సంబంధాలను భారత్ కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో భారత్.. ఇరు దేశాలకు కీలక సందేశం పంపించింది. ఇరాన్-ఇజ్రాయెల్ సంయమనం పాటించాలని కోరింది. సాధ్యమైనంత మద్దతును అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉద్రిక్తతలను తగ్గించి.. చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరింది. ప్రస్తుత పరిస్థితులపై తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం అన్ని పరిస్థితుల్ని గమనిస్తున్నామని.. అవసరమైతే ఇరు దేశాల మధ్య మధ్యవర్తిత్వం వహించడానికి భారత్ ముందుకొస్తుందని ప్రకటించింది.ఇరాన్పై ఆపరేషన్ రైజింగ్ లయన్ ప్రారంభించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు. ఇరాన్కు అణు కార్యక్రమానికి హృదయం లాంటి ప్రదేశాన్ని ధ్వంసం చేసినట్లు ప్రకటించారు. అందులో నటాంజ్ స్థావరం కూడా ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ట్విట్టర్లో నెతన్యాహు ప్రకటించారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

- విమానం కూలిన ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించిన ప్రధాని మోడీ
- ప్రాణాలు కోల్పోయిన 241 మంది కుటుంబాలకు సానుభూతి
- గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్రూపాణీ కుటుంబసభ్యులకు ఓదార్పు
- ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా
- ప్రమాదంలో మృత్యుంజయుడిగా ఒకే ఒక్క ప్రయాణికుడు రమేష్ తో మాటా మంతి



అహ్మదాబాద్ : అహ్మదాబాద్ నుంచి లండన్కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే . ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ . శుక్రవారం ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన భాజపా నేత, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజ్రయ్రూపాణీ కుటుంబసభ్యులను ప్రధాని పరామర్శించారు. ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు. గురువారం జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాద సమయంలో అందులో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు.



గుజరాత్ అహ్మదాబాద్లో ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురైన ప్రదేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. విమానం కూలిన ప్రదేశానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి వెళ్లారు మోదీ. విమాన ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. అయితే ప్రధాని వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా ప్రమాదం ఎలా జరిగింది అన్న దానిపై వివరాలను అధికారులు మోడీకి వివరించారు. అనంతరం సివిల్ ఆస్పత్రికి వెళ్లారు ప్రధాని. క్షతగాత్రులను పరామర్శించారు. ఎవరూ అధైర్య పడవద్దని.. ఈ కఠినమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితులకు ధైర్యం చెప్పారు ప్రధాని మోడీ.

ఈ ప్రమాదంలో బయటపడ్డ ఒకే ఒక మృత్యుంజయుడు రమేష్ను ప్రధానమంత్రి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ప్రమాద సమయంలో ఏం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. టేకాఫ్ అయిన నిమిషం లోపే ప్రమాదం జరిగిందని రమేష్ చెప్పారు. తన ఎదురుగా ఇద్దరు ఎయిర్హోస్టెస్, సిబ్బంది ఉన్నారని.. చెప్పాడు. తాను ఎలా బయటపడ్డానో నమ్మశక్యం లేదన్నారు. తాను కూర్చున్న వైపు విమానం బిల్డింగ్ను ఢీకొట్టకపోవడం వల్లే బతికి బయటపడ్డానన్నారు.

సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసిన ఎయిరిండియా

ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుల కుటుంబాల కోసం ఎయిరిండియా ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రకటించింది. అహ్మదాబాద్, ముంబయి, దిల్లీ, గాట్విక్ విమానాశ్రయాలలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. మృతుల కుటుంబ సభ్యులు సభ్యుల అహ్మదాబాద్కు సకాలంలో చేరుకోవడానికి కేంద్రాల సహాయాన్ని తీసుకోవచ్చని చెప్పింది. సహాయం కోసం భారత్లో ఉన్న వారు: 1800 5691 444, బయట దేశాల ఉన్నవారు : 091 8062779200 హాట్లైన్ నంబర్లను సంప్రదించాలని కోరింది.



ప్రమాదస్థలికి ఎయిరిండియా ఎండీ, సీఈఓ

ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి శుక్రవారం ఉదయం వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు అహ్మదాబాద్కు చేరుకున్నారు. ప్రమాద స్థలానికి ఫోరెనిక్స్ బృందాలు చేరుకున్నాయి.

**అంబానీ విచారం!**

విమాన ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ దంపతులు సానుభూతి తెలిపారు. ఈ విషయాన్ని తెలుపుతూ రిలయన్స్ ప్రకటన విడుదల చేసింది. "విమాన ప్రమాదంలో జరిగిన ప్రాణనష్టం చూసి మాతో పాటు రిలయన్స్ కుటుంబం అంతా ఆవేదనకు గురైంది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తున్నా. సహాయక చర్యలకు రిలయన్స్ మద్దతు ఇస్తుంది. సాధ్యమైనంత వరకు అన్నివిధాలా సాయం చేయడానికి సిద్ధంగా ఉంది" అని ముకేశ్ దంపతులు వెల్లడించారు.అహ్మదాబాద్ నుంచి లండన్కు టేకాఫ్ అయిన ఎయిరిండియా కొన్ని నిమిషాలకే ఎయిర్పోర్టు సమీపంలోని మేఘనీనగర్లో గురువారం మధ్యాహ్నం కూలిపోయింది. ఈ ఘటనలో 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది చనిపోయారు. వైద్య కళాశాల సముదాయంపై విమానం కూలటంతో మరో 24 మంది మృతి చెందారు.

## ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు

### ఎమర్జెన్సీ ల్యాండింగ్



ఢిల్లీ: అహ్మదాబాద్లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన నుంచి ఇంకా తేరుకోనే లేదు. ఇంతలో మరో ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు కాల్ రావడం తీవ్ర కలకలం సృష్టించింది. దీంతో, ఎయిర్ ఇండియా విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు.

వివరాల ప్రకారం.. ఎయిర్ ఇండియా ఏఐ-379 విమానానికి బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం రేపింది. పుకెట్ నుంచి ఢిల్లీ వస్తున్న ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో, అప్రమత్తమైన అధికారులు థాయిలాండ్లో విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ విమానంలో 156 మంది ప్రయాణికులు ఉన్నారు. బెదిరింపు కాల్ అనంతరం, ప్రయాణికులను విమానం నుంచి కిందకు దింపేసి.. విమానంలో తనిఖీలు చేపట్టినట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## ఇండియా కూటమికి ఆప్ షాక్

- బిహార్ శాసనసభ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగా పోటీ
- 243 స్థానాల్లోనూ తమ పార్టీ అభ్యర్థులను నిలబెడతామని ప్రకటన



న్యూఢిల్లీ : ఇండియా కూటమికి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మరోసారి షాక్ ఇచ్చింది. మరికొద్ది రోజుల్లో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోరుకు సిద్ధమని ప్రకటించింది. 243 స్థానాల్లోనూ తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు బిహార్ ఆప్ చీఫ్ రాకేశ్ కుమార్ వెల్లడించారు. దీంతో మహాఘట్ బంధన్, ఎన్డీఏ కూటమి కాకుండా మూడో పక్షంగా ఆప్ పోటీ చేయనుంది. హరియాణా మాదిరిగానే కాంగ్రెస్ కూటమిని ఆప్ దెబ్బకొడుతుందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మరి ఆప్ వల్ల నష్టపోయే పార్టీలేవి? ఆప్ ఒంటరి పోరు ఇండియా కూటమిని దెబ్బతీస్తుందా? ఎన్డీఏకు మేలు చేకూరుతుందా? అనే విషయాలు ఈటీవీ భారత్ ప్రత్యేక కథనంలో తెలుసుకుందాం.

**అన్ని స్థానాల్లోనూ ఆప్ పోటీ** : త్వరలో జరగబోయే బిహార్ శాసనసభ ఎన్నికల్లో ఆప్ అన్ని స్థానాల్లోనూ అభ్యర్థులను నిలబెడుతుందని బిహార్ ఆప్ చీఫ్ రాకేశ్ తెలిపారు. కాగా, దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆప్ సైలెంట్ గా ఉంది. అయితే ఇటీవలే బిహార్ ఎన్నికల కోసం పార్టీ అధినాయకత్వం వ్యూహాలు రచించింది. ఈ క్రమంలో 243 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించింది. దిల్లీకి చెందిన రాజ్యసభ సభ్యుడు, ఆప్ సీనియర్ నాయకుడు సంజయ్ సింగ్ జూన్ 17న పట్నాలోని గర్దానీబాగ్ నుంచి బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించనున్నారు. 2012లో తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆప్, 2013లో జరిగిన దిల్లీ శాసన సభ ఎన్నికల్లో మొదటిసారి పోటీ చేసింది. అప్పటి నుంచి పూర్వాంచల్, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న బిహారి ఓటర్లను ఆకట్టుకోవడంలో ఆప్ విజయవంతమైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన దిల్లీ శాసనసభ ఎన్నికల్లో పార్టీ ఆప్నకు ఎదురుదెబ్బ తగిలింది. 70 స్థానాల్లో కేవలం 22 సీట్లు మాత్రమే వచ్చాయి. బీజేపీ 48 సీట్లు గెలుచుకోవడంతో అధికారాన్ని చేజిక్కించుకుంది. కానీ ఆప్, బీజేపీ మధ్య ఉన్న ఓట్ల శాతం తేడా దాదాపు రెండు శాతమే. ఈసారి దిల్లీలోని పూర్వాంచల్లోని అనేక స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పనితీరు బాగుంది. ఆ ప్రాంతంలో ఎక్కువ స్థానాలను ఆప్ కైవసం చేసుకుంది.

**పార్టీలో సంస్థాగత మార్పులు**

దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు పూర్తైన తర్వాత ఆప్ పార్టీలో సంస్థాగత మార్పులు చేపట్టింది. బద్లి ఎమ్మెల్యే అజేశ్ యాదవ్ను బిహార్ ఇన్ ఛార్జ్ గా నియమించింది. రాష్ట్ర అధ్యక్షుడిగా రాకేశ్ కుమార్ ఉన్నారు. ఈ క్రమంలో ఆయన ఈటీవీ భారత్తో ఫోన్లో పలు రాజకీయ విషయాలను పంచుకున్నారు. బిహార్ ఎన్నికల్లో తాము అనుసరించాల్సిన వ్యూహాలను తెలియజేశారు.

"గత దశాబ్ద కాలంగా బిహార్లో పార్టీ బాగా పని చేస్తోంది. ప్రతి జిల్లాలో సంస్థాగతంగా బలపడుతున్నాం. మొత్తం 243 స్థానాల్లో ఎన్నికల్లో పోటీ చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బిహార్ ప్రజల ముందు ఆప్ మూడో ఎంపికగా ఉంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మద్దతు ఆప్నకు ఉంటుందని భావిస్తున్నాను. ప్రస్తుతం దిల్లీలో మురికివాడలు, ఆక్రమణల పేరుతో కాలనీలను కూల్చివేస్తున్నారు. దీనిపై బిహార్లో నివసించే ప్రజల్లో కూడా చాలా ఆగ్రహం ఉంది. రాబోయే రోజుల్లో ఈ అంశంపై పార్టీ నాయకులు బిహార్లో కూడా పెద్ద ఉద్యమం నిర్వహిస్తారు. ఎన్నికలు దగ్గర పడుతున్నప్పుడు ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఇతర నాయకులు కూడా ప్రచారం చేయడానికి ఇక్కడికి వస్తారు. అన్ని అసెంబ్లీ స్థానాలకు పార్టీ అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేస్తున్నాం. త్వరలో అభ్యర్థుల జాబితా కూడా విడుదల చేస్తాం. దిల్లీ లాగే బిహార్లో కూడా ఉచిత విద్యుత్, నీరు, ఇతర సౌకర్యాల హామీలను ఇస్తాం. " అని రాకేశ్ కుమార్ తెలిపారు.

# బ్లాక్బాక్స్ లభ్యం

### కీలక సమాచారంపై ఉత్కంఠ



అహ్మదాబాద్ : అహ్మదాబాద్లో ఘోర ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి సంబంధించి అత్యంత కీలకమైన బ్లాక్ బాక్స్ లభ్యమైంది. భవన శిథిలాల నుంచి దీన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎయిర్క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో వెల్లడించింది. ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపింది.

అహ్మదాబాద్ నుంచి లండన్కు బయలుదేరిన ఎయిరిండియా ( విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే .ఈ ప్రమాదంలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటివరకు తెలియలేదు. విమానంలో కీలకంగా ఉండే బ్లాక్ బాక్స్లోని సమాచారాన్ని విశ్లేషిస్తే ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునే వీలు కలుగుతుంది.

**ఏమిటీ బ్లాక్ బాక్స్..?**

ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బాక్సు ఉంటాయి. అందులో ఒకటి ఫ్లైట్ డేటాను రికార్డ్ చేయగా.. మరొకటి కాక్పిట్ వాయిస్ రికార్డుకు ఉపయోగపడుతుంది. విమానాలకు ఏదైనా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ 'మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ ఓ సందేశాన్ని పంపుతారు. వీటితోపాటు పైలట్-కోపైలట్ల సంభాషణలన్నీ డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డీఎఫ్డీఆర్)లో రికార్డవుతాయి. ఈ డీఎఫ్డీఆర్నే బ్లాక్బాక్స్గా వ్యవహరిస్తారని ఏఏఐబీ తెలిపింది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై సుప్రీంకోర్టులో పిటిషన్



న్యూఢిల్లీః అహ్మదాబాద్లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ఏ %×%171 ప్రమాదానికి సంబంధించి ఇద్దరు వైద్యులు సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. తక్షణమే సుమోటోగా విచారణ చేపట్టి, బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్లో విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు (అహ్మదాబాద్లోని బిజె మెడికల్ కాలేజీ రెసిడెంట్ వైద్యులతో సహా) ఒక్కొక్కరికి రూ.50 లక్షల మధ్యంతర పరిహారాన్ని వెంటనే ప్రకటించాలని, వెంటనే పంపిణీ చేయాలని పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులు, విమానయాన నిపుణులు, ఆర్థికవేత్తలు, బీమా సంస్థల నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని పిటిషన్లో అభ్యర్థించారు. త్రివేణి కోడ్కనీ వర్సెస్ ఎయిర్ ఇండియా లిమిటెడ్ కేసులో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సూత్రాల ప్రకారం.. బాధిత కుటుంబాలకు తుది పరిహారాన్ని ఈ కమిటీ నిర్ణయించాలని స్పష్టం చేశారు. దీనితో పాటు, బాధిత కుటుంబాలు సుదీర్ఘ న్యాయ ప్రక్రియ ద్వారా వెళ్ళాల్సిన అవసరం లేకుండా.. పరిహారం క్లెయిమ్లను త్వరగా పరిష్కరించడానికి ఎయిర్ ఇండియా లిమిటెడ్ను ఆదేశించాలని పిటిషన్ కోరారు.

మృతులకు అర్హులైన బంధువులకు పునరావాస సహాయం, ఉపాధి అవకాశాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేయాలని పిటిషన్లో కోరారు. అలాగే.. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని పిటిషనర్లు సుప్రీంకోర్టును అభ్యర్థించారు.

# మాతో ఒప్పందం చేసుకోండి

### ఇరాన్కు ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్ : ఇరాన్ అణు సమస్యను దౌత్య మార్గాల్లో పరిష్కరించుకునేందుకు అమెరికా కట్టుబడి ఉందని ఇప్పటికే ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా అణు ఒప్పందంపై ఇరాన్కు ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదని.. ఇకనైనా అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలన్నారు. పరిస్థితి చేయి దాటకముందే తమతో చర్చలు జరపాలని స్పష్టం చేశారు.

ఇరాన్పై ఇజ్రాయెల్ దాడుల అనంతరం ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్కు ఒక అవకాశం తర్వాత మరో అవకాశం ఇస్తూ వచ్చానన్నారు. యూఎస్తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ఎన్నిసార్లు సూచించినప్పటికీ అందుకు టెహ్రాన్ అంగీకరించలేదని పేర్కొన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని అత్యుత్తమ, అత్యంత ప్రాణాంతకమైన సైనిక పరికరాలను అమెరికా తయారు చేస్తోందని.. అందులో అనేకం ఇజ్రాయెల్ వద్ద ఉన్నాయని తెలిపారు. వాటిని ఎలా ఉపయోగించాలో కూడా ఆ దేశానికి తెలుసని.. తర్వాత పరిస్థితి తాను ఊహించిన దానికంటే దారుణంగా ఉంటుందని హెచ్చరించారు.ఎన్ని చెప్తున్నప్పటికీ కొందరు ఇరాన్ నేతలు తన మాటలు పట్టించుకోకుండా ధైర్యంగా మాట్లాడుతున్నారని ట్రంప్ అన్నారు. కానీ.. భవిష్యత్లో ఏం జరుగుతుందో వారికి కూడా తెలియదని రాసుకొచ్చారు. ఇరాన్లో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారని.. భారీ విధ్వంసం జరిగిందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మారణహోమం మరింత దారుణంగా మారడానికి కొంత సమయం పడుతుందని.. పరిస్థితులు చేయి దాటకముందే ఇరాన్ తమతో ఒప్పందం చేసుకోవాలని సూచించారు. తాను చెప్పినట్లు చేస్తే ఇక మరణాలు, విధ్వంసాలు ఉండవన్నారు.ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య నెలకొన్న తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇరాన్ న్యూక్లియర్ ప్లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ హొస్సేన్ సలామీ మృతి చెందారు. ఆ దేశ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి కూడా మరణించారు. ఇరాన్ అణు లక్ష్యాలను దెబ్బతీసేందుకు 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు.

**ఇరాన్పై దాడి అద్భుతం**: ట్రంప్

ఇరాన్పై ఇజ్రాయెల్ దాడిచేయడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాగతించారు. ఇజ్రాయెల్ అద్భుతమైన దాడుల చేస్తోందని వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్, ఇరాన్ పరిణామాలపై ఓ అంతర్జాతీయ మీడియా ట్రంప్ను ప్రశ్నించగా.. ఆయన ఈ మేరకు స్పందించారు. " ఇజ్రాయెల్ దాడులు అద్భుతంగా ఉన్నాయి. మేం ఇరాన్కు ఓ అవకాశం ఇచ్చాం. వాళ్లు సద్వినియోగం చేసుకోలేదు. పైగా తిప్పి కొట్టారు. ఎన్నిసార్లు తిరస్కరిస్తే.. పర్యవసానాలు అంతే తీవ్రతతో ఉంటాయి" అంటూ అమెరికా ప్రతిపాదనను ఇరాన్ తిరస్కరించిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. ఆ రెండు దేశాల మధ్య యుద్ధంలో అమెరికా ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగా గానీ భాగస్వామి అవుతుందా అని ప్రశ్నించగా.. దీనిపై ప్రస్తుతానికి స్పందించాలనుకోవడం లేదంటూ సమాధానం దాట వేశారు.

# 'అణుబూచి' సాక్షిగా భగ్గు మన్న దశాబ్దాల శత్రుత్వం

- అన్నంత పని చేసిన ఇజ్రాయెల్
- గత కొన్నాళ్లుగా ఇరాన్పై దాడి చేస్తామన్న టెల్ అవీవ్..
- ఇరాన్లోని అనుమానాస్పద అణు కేంద్రాలు, శాస్త్రవేత్తలే లక్ష్యంగా మెరుపుదాడులు

గాజా : ఇజ్రాయెల్ అన్నంత పని చేసింది. ఇరాన్పై దాడి చేస్తామంటూ గత కొన్నాళ్లుగా చెప్పుకొచ్చిన టెల్ అవీవ్.. శుక్రవారం ఇరాన్లోని అనుమానాస్పద అణు కేంద్రాలు, శాస్త్రవేత్తలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. ఐఆర్జీసీ అధిపతి మేజర్ జనరల్ హొస్సేన్ సలామీ, న్యూక్లియర్ సైంటిస్టు డాక్టర్ ఫెరెయుద్దీన్ అబ్బాసీ, షహిద్ బెహ్షీ విశ్వవిద్యాలయంలో న్యూక్లియర్ ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ, డీన్ డాక్టర్ అబ్దుల్ హమిద్ మినౌచెహర్ తదితర ప్రముఖులను మట్టుబెట్టింది.

ఆ దేశ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి కూడా ఈ దాడిలో మృతి చెందినట్లు ఇరాన్కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది. దీనిని ప్రభుత్వ మీడియా సంస్థ ఐఆర్ఎన్ఎన్ ధ్రువీకరించింది. ఇక ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటికే ఇరాన్ టాప్ అణుశాస్త్రవేత్తలు కూడా మరణించారు. వీరితోపాటు సైన్యంలోని సీనియర్ జనరల్స్ కూడా ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఐఆర్జీసీ చీఫ్ హొస్సేన్ సలామీ కూడా ప్రాణాలు కోల్పోయారు.

**ప్రతీకారం తీర్చుకొంటాం:** ఇజ్రాయెల్ చేసిన దాడులకు తాము ప్రతీకారం తీర్చుకొంటామని ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేనీ ప్రకటించారు. టెల్అవీవ్కు తీవ్రమైన శిక్షను విధిస్తామన్నారు. టెహ్రాన్పై ఇజ్రాయెల్ తొలుత దాడులు చేసింది. ఆ తర్వాత శుక్రవారం ఉదయం రెండో దశ దాడులు ప్రారంభించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్లోని న్యూక్లియర్ ప్లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్ అవీవ్ విరుచుకుపడుతోంది. ఇప్పటికే ఐదు విడతలుగా దాడులు చేసింది.

**ఇరాన్ అణుకేంద్రం ధ్వంసమైంది:** ఐఏఈఏ

ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్లోని నతాంజ్ అణుశుద్ధి కేంద్రం ధ్వంసమైందని ఐఏఈఏ (అంతర్జాతీయ అణుశక్తి సంస్థ) ప్రకటించింది. ఈ మేరకు ఆ సంస్థ చీఫ్ గ్రోసీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. "ఐఏఈఏ ఈ పరిణామాలపై తీవ్ర ఆందోళన చెందుతూ.. ఇరాన్లో పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తోంది. రేడియేషన్ లీకేజీ స్థాయిపై సమాచారం కోసం ఇరాన్ అధికారులను సంప్రదిస్తోంది. ఆ దేశంలో మా పరిశీలకులతో కూడా టచ్లో ఉన్నాం" అని పేర్కొన్నారు.

**దశాబ్దాల శత్రుత్వం** :

ఈ రెండు దేశాల మధ్య శత్రుత్వం ఈనాటిది కాదు.. దశాబ్దాల కాలం నుంచి కొనసాగుతోంది. 1979లో ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా, ఇజ్రాయెల్ దేశాలను ఇరాన్ ప్రధాన శత్రువులుగా గుర్తించింది.

లఅయితే, ఇది ఇరాన్ చివరి షా మహ్మద్ రెజా పహ్లా నిర్ణయం మాత్రమే. ఆ తర్వాతి కాలంలోనూ ఆ శత్రుత్వం కొనసాగింది. టెహ్రాన్ అణ్వాయుధాలను ఉత్పత్తి చేస్తోందని ఇజ్రాయెల్ గత 20 ఏళ్లుగా ఆరోపిస్తూనే ఉంది. అయితే శాంతియుత ప్రయోజనాల కోసమే అణు కార్యక్రమం చేపడుతున్నట్లు ఇరాన్ చెప్పుకొస్తోంది. మరోవైపు ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఏఈఏ) మాత్రం ఇరాన్ దగ్గర అణ్వాయుధాల ఉత్పత్తికి తగినంత యురేనియం నిల్వలు ఉన్నట్లు గతంలోనే హెచ్చరించింది.

2003 వరకు ఆ దేశం వ్యవస్థీకృత అణ్వాయుధ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐఏఈఏ తోపాటు పాశ్చాత్యదేశాలు కూడా నొక్కి చెప్పాయి. ఇరాన్ మాత్రం.. అలాంటిదేమీ లేదని చెబుతూనే.. అణ్వాయుధాల తయారీకి అవసరమైన యురేనియం నిల్వలను అభివృద్ధి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే ఆ దేశం నుంచి ముప్పు పొంచి ఉందని గ్రహించిన ఇజ్రాయెల్.. అణుకేంద్రాలే లక్ష్యంగా దాడులకు దిగింది.

**బలహీన పడిన యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్** :

గతంలో ఇజ్రాయెల్పై ఇరాన్ ప్రత్యక్ష దాడులకు దిగనప్పటికీ.. 40 ఏళ్లుగా ఆ దేశంతో పరోక్షంగా యుద్ధం చేస్తూనే ఉంది. ఉగ్రవాద అనుబంధ గ్రూప్ల నెట్వర్క్ను ఏర్పాటు చేసి.. ఇజ్రాయెల్పైకి ఉసిగొల్పుతోంది. గాజాలో హమాస్, లెబనాన్లో హెజ్బొల్లా, యెమెన్లో హూతీలు, ఇరాక్, సిరియాలో మిలిషియా సంస్థలు ఆ కోవకు చెందినవే. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్పై హమాస్ ఉగ్రవాదులు దాడి చేసిన తర్వాత 'యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్' క్రమంగా బలహీనపడటం మొదలైంది. హమాస్ ఉగ్రవాదుల నిర్మూలనే లక్ష్యంగా ఇజ్రాయెల్ యుద్ధం ప్రకటించి.. వారి స్థావరాలను నేలమట్టం చేసింది. సొరంగాలను సైతం వదల్లేదు. వారికి మద్దతుగా లెబనాన్ నుంచి హెజ్బొల్లా దాడులకు పాల్పడగా.. వారి మౌలిక వసతులను సైతం ఇజ్రాయెల్ దెబ్బతీసింది. ఈ తరహా చర్యలతో ఉగ్రనెట్వర్క్ బలహీన పడింది.

**ఇప్పటికే ఆలస్యమైందా?**

ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉందని ఎప్పుడో గ్రహించిన ఇజ్రాయెల్.. అనువైన సమయం కోసం వేచి చూసింది. ఓ వైపు ఉగ్రనెట్వర్క్ బలహీనపడటం, మరోవైపు అణు కార్యక్రమానికి సంబంధించి అమెరికా చేస్తున్న ప్రతిపాదనలను ఇరాన్ పదే పదే తిరస్కరించడం ఇజ్రాయెల్కు బాగా కలిసి వచ్చాయి. ఈ సమయంలో దాడి చేస్తే, అమెరికా నుంచి ఇరాన్కు మద్దతు ఉండదు. పైగా, పరోక్షంగా అగ్రరాజ్యం ఇజ్రాయెల్కు సాయం చేస్తుంది.

మరోవైపు ఇరాన్ కూడా ప్రతిదాడులు ప్రారంభించింది. భారీ సంఖ్యలో డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఇంకెన్నాళ్లు కొనసాగుతాయో చెప్పలేని పరిస్థితులు తలెత్తాయి. ఇప్పటికే రెండు యుద్ధాలతో సతమతమవుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తాజా పరిస్థితులు ఇంకెలాంటి ప్రభావం చూపిస్తాయోనని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మరో విమానానికి ప్రమాదం




బోస్టన్ : విమానాలు భయపెడుతున్నాయి. హాయిగా సాగిపోతుందనుకునే జర్నీ గాల్లో దీపంలా మారుతోందా? అహ్మదాబాద్లో జరిగిన ఘోరం మరిచిపోకముందే, వేర్వేరు చోట్ల ప్రమాద ఘటనలు తెరపైకి వస్తున్నాయి. అమెరికాలోని బోస్టన్లో రన్వే పై నుంచి గ్రాస్ ల్యాండ్లోకి వెళ్లిపోయింది జెట్బ్లూ ఫ్లైట్.అమెరికాలోని చికాగో నుంచి బోస్టన్కు వెళ్లింది జెట్బ్లూ 312 ఫ్లైట్. ల్యాండింగ్ సమయంలో సమస్య వచ్చింది. ఊహించని విధంగా రన్వే పైనుంచి పక్కకు వెళ్లిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి అపాయం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఎందుకిలా జరిగింది? ప్రాబ్లమ్ ఏమిటనే కోణంలో ఆల్రెడీ దర్యాప్తు మొదలు పెట్టారు. బోస్టన్ విమానాశ్రయ సిబ్బంది అలర్ట్ అయ్యారు. కార్యకలాపాలను నిలిపివేశారు. తాత్కాలికంగా ఎయిర్పోర్టును మూసివేశారు.

అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత విమానం ఎక్కాలంటేనే భయపడిపోతున్నారు జనాలు. మామూలుగానే ఫ్లైట్ జర్నీ అంటే చాలా మందికి భయం. టేకాఫ్, ల్యాండింగ్ సమయాల్లో కళ్లు మూసుకోవడం, గట్టిగా సీటును పట్టుకోవడం చేసే ప్రయాణికులు చాలామందే ఉంటారు. అలాంటిది.. ఇప్పుడు టేకాఫ్ అవుతుండగా బోయింగ్ విమానం కుప్పకూలడంతో ఇకపై ఫ్లైట్ జర్నీ అంటే ఒకటికి రెండు సార్లు ఆలోచించే కేటగిరి పెరిగిపోవచ్చని అంటున్నారు. ఇప్పటి నుంచి ఏ చిన్న ఘటన జరిగినా.. విమాన ప్రమాదం అంటూ పెద్ద పెద్ద అక్షరాలతో బ్రేకింగ్ న్యూస్ తప్పకపోవచ్చు. ఈ బెదురు పోవాలంటే ఇంకెంత కాలం పడుతుందో.



# 26 కులాలకు అండగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఏపీ 26 కులాల వారిని తిరిగి బీసీ జాబితాలో చేర్చాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బీసీ కులం ఉన్న 26 కులాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఓసి జాబితాలో చేర్చారు. 11 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చి తెలంగాణలో స్థిరపడిన 26 కులాలకు సంబంధించిన వారికి అన్యాయం జరుగుతూనే ఉంది. దీనిపై గత ప్రభుత్వానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి 26 కులాల ప్రతినిధులు వినతి పత్రాలు సమర్పిస్తూనే ఉన్నారు. తాజాగా 26 కులాల ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బీసీ కమిషన్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన కొప్పుల వెలమ, పోలినాటి వెలమ, గవర, శెట్టిబలిజ లతోపాటు చాలా కులాలను బీసీ జాబితా నుండి బిసి జాబితాలో చేర్చారని తద్వారా ఆ కులాల ప్రతినిధులకు ఇప్పటికీ అన్యాయం జరుగుతూనే ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని 26 కులాల వారిని తిరిగి బీసీ జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు, కార్యక్రమంలో 26 కులాల జేఏసీ నాయకులు గొల్లు బాబురావు, వర్రీ ప్రభాకర్ రావు, సత్యనారాయణ, సుజాత రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల భారాన్ని అరికట్టండి

**● ఆర్టికల్ 21 ఏ, 2009 విద్యా హక్కు 12 (1) సి లను విధిగా అమలుపరచండి ● ప్రతీ ప్రైవేట్ విద్యాసంస్థలో 25 శాతం పేదవాళ్లకు కేటాయించే నిబంధనను కట్టుదిట్టం చేయండి ● ప్రయివేట్ పాఠశాలల్లో, కాలేజీల్లో అధిక ఫీజులను రెగ్యులేటరీ కమిటీ ద్వారా అదుపు చేయండి ● బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:నూతన విద్యా సంవత్సరం మొదలైన నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలల్లో అదుపు లేకుండా ఫీజులు వసూలు చేస్తున్న విషయాన్ని బీసీ రాజ్యాధికార సమితి ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చింది.నూతన విద్యా సంవత్సరం మొదలైన తరుణంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లితండ్రుల నుండి అడ్డూ అదుపు లేకుండా ఫీజులు వసూలు చేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వరంగల్ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి ఇంచార్జ్ వంగ రవి యాదవ్ నేతృత్వంలో బీసీ రాజ్యాధికార సమితి బృందం వరంగల్ లోని పలు పాఠశాలల్లో స్థితిగతులు , వసతులను, ఫీజు వివరాలను పరిశీలించి పిల్లల తల్లి తండ్రులతో కలిసి హనుమకొండ ,వరంగల్ జిల్లాల విద్యాధికారులు వాసంతి ,జ్ఞానేశ్వర్ లను కలిసి సమస్యలపై చర్చించి నివేదికను అందజేశారు.బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ జిల్లా విద్యా అధికారులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఏ ప్రకారం పేదలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా విద్యను అందించాల్సిన నిబంధన ఉందన్నారు.. ఈ నిబంధన ప్రకారం ప్రతీ తరగతిలో 25 శాతం సీట్లను ఇందుకోసమై కేటాయించాల్సి ఉండగా ఈ విధానానికి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తిలోదకాలిస్తున్నాయని ఆరోపించారు. ఈ విధానాన్ని వెంటనే సరిచేయాలని అధికారులను కోరారు. ఫీజు రెగ్యులేటరీ కమిటీ , తల్లితండ్రులు , కలెక్టర్ ,ప్రభుత్వ నిర్ణయాల మేరకు ఫీజు పట్టికను ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి ప్రైవేటు పాఠశాల ముందు ప్రభుత్వ విద్యనే నాణ్యమైనదని పోస్టర్లను అంటించాలని కోరారు .. ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ విధానాలను పాటించకపోతే సత్వరమే వారికి సహాయం అందేలా పిల్లల తల్లిదండ్రులకు హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేయాలన్నారు ..ప్రభుత్వ నిర్ణయాలను పాటించకపోతే పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలు చేపట్టాలన్నారు ..ప్రభుత్వం, అధికారులు సమస్య తీవ్రతను అర్థం చేసుకొని తక్షణమే స్పందించి విద్యార్థుల తల్లితండ్రులకు న్యాయం చేయాలని లేనిపక్షం లో తాము విద్యార్థుల పక్షాన తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నామనిదాసు సురేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా ఇన్చార్ వంగ రవి యాదవ్,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుగొండ హైమావతి, వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సిలువేరు రవీందర్, కొక్కు అశోక్, కొడపాక దేవి, శ్రీరామోజు అంజలి, పెంచాల యోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సర్కార్ 3వ అతి పెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది

**ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్**



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :

గత వైభవ వారసత్వాన్ని నిలుపుకుంటూ దీర్ఘకాలంగా నిలిచిపోయిన ప్రజల ఆకాంక్షలను సాకారం చేస్తూ నరేంద్రమోదీ సర్కార్ 3వ అతి పెద్ద ఆర్థిక శక్తిగా అవతరించేందుకు ఆహారహం కృషి చేస్తుందన్నారు. పరిపాలనను సేవగానూ, సేవను సంస్కారంగానూ నిర్వహించేలా రాజకీయాలలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి మన ప్రధాని నరేంద్రమోడి అని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. నగరంలోని రాజేంద్రనగర్లో గల గొట్టిపాటి కళ్యాణ మండపంలో గురువారం పలు రంగాలలోని మేధావులతో ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు వై.సత్య కుమార్ యాదవ్ అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పదవి రాగానే తమ కుటుంబ, బంధువుల ఆస్తి, పాస్తులను పెంచుకోవటం లేదా వారసత్వ రాజకీయాలకు శ్రీకారం చుట్టటమే చూస్తూ వస్తున్న ప్రజానీకం మోడీ నాయకత్వంలో "సబ్ కా సాత్-సబ్ కా వికాస్" స్ఫూర్తితో పాలనలో వస్తున్న మార్పును ప్రజానీకం స్పష్టంగా గమనిస్తున్నారని అన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో విదేశాంగ విధానం నాన్ అలైనేడ్ మూవ్మెంట్ నుండి మల్టీ అలైనేడ్ మూవ్మెంట్ గా మేలైన మార్గంలో పయనిస్తోందన్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.నరేంద్రమోడీ గత 11 సంవత్సరాలుగా సంక్షేమాన్ని దేశ అభివృద్ధిని సమతూకంగా చూసుకుంటూ పరిపాలన చేస్తున్నారన్నారు. మోడీ పాలనలో భారత ప్రగతి అంకెల్లో చెప్పుకుంటే ఇంత పురోగించామని ప్రపంచ వ్యాప్తంగా చాలామంది ఆశ్చర్యపోతున్నారని అన్నారు. 2014లో భారతదేశ నామినల్ జిడిపి సుమారు 2.1 ట్రిలియన్ యూఎస్ డాలర్లు ఉండగా 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో జిడిపి సుమారు 4.3 ట్రిలియన్ యుఎస్ డాలర్లకు ఎగబాకిందన్నారు.జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలలో నిపుణులైన డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్స్, చార్టెడ్ అకౌంట్స్, ఉపాధ్యాయులు లెక్చరర్స్, పారిశ్రామివేత్తలు , వ్యాపారస్తులు, స్టూడెంట్స్ విభాగాలలోని మేధావులతో జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, మాజీ మంత్రివర్యులు శనక్కాయల అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి, పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, టుబాకో బోర్డు చైర్మన్, చిడిపోతు యశ్వంత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి, కార్యక్రమ కన్వీనర్ చరక కుమార్ గౌడ్, కోకన్వీనర్లు మంత్రి సుగుణ, దేసు సత్యనారాయణ, గోవాడ వెంకటకృష్ణారావు, మరియు నాయకులు ఈదర శ్రీనివాసరెడ్డి, పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, నేరెళ్ల మాధవరావు, కృష్ణారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# చదువు ద్వారానే బలహీన వర్గాలకు కులగౌరవం - కుటుంబ గౌరవం

**● పేద పిల్లలను పాఠశాలల్లో చేర్పించండి-హాస్టళ్ళలో చేర్పించండి**
**● రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం అధ్యకులు ఆర్. కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రతి ఒక్కరూ చదువుకుంటే ప్రత్యేకంగా బీసీ/ఎస్సీ/ఎస్టీల కులగౌరవం కుటుంబ గౌరవం పెరుగుతుందని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం అధ్యకులు ఆర్. కృష్ణయ్య అన్నారు. ఈరోజు 'బడికి పోదాం' కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రతి బీసీ/ఎస్సీ/ఎస్టీలు తమ పిల్లలను బడికి పంపాలని కోరారు. బి.సి సంఘాలు దళిత సంఘాలు, నాయకులు పెద పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి కృషి చేయాలని చదవడానికి ఆర్థిక స్తోమత లేనివారిని హాస్టళ్ళలో చేర్పించాలని కృష్ణయ్య పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో 2500 ఎస్సీ/ ఎస్టి / బిసి హాస్టళ్ళలో 3 లక్షల మండి ఉచితంగా భోజన వసతి సౌకర్యాలు యున్నవి. ఇంకా మంచి విద్యా ప్రమాణాలు 1050 బిసి / ఎస్టి / ఎస్టి గురుకుల పాఠశాలలు యున్నవి. ఇందులో 8లక్షల మందికి ఉచిత భోజన, భోదన సదుపాయాలు యున్నవి. ఉచితంగా ఒక పైసా ఖర్చు లేకుండా 3వ తరగతి నుండి పి.జి వరకు చదువుకొనే అవకాశం యుంది. పిల్లలు చదువుకుంటే భవిష్యత్తులో వారు డాక్టర్స్, ఇంజనీర్స్, కలెక్టర్స్, ఆఫీసర్స్ అవుతారని ఈ కులాల గౌరవం పెరుగుతుందని ఆ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. పేదరికం తొలగిపోతుందన్నారు.

విద్యా, వైద్యం ప్రతి విద్యార్థికి ఇవ్వాలని రాజ్యాంగం ఆదేశించిన 76 సంవత్సరాల కాలంలో ఇప్పటికీ ఆ ఆశయం నెరవేరలేదన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకుంటే వారిలో దాగివున్న జ్ఞానం ప్రతిభ బయటకు వస్తాయని దీని మూలంగా దేశంలో ప్రగతి పదంలో నడుస్తుందని భారతదేశం అగ్ర దేశంగా తయారవుతుందని అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో 100శాతం విద్యావంతులు ఉంటారో ఆ దేశాలు అగ్ర దేశాలుగా తయారైనన్నారు. విద్య ద్వారానే మనుషులలో నైతిక, సామాజిక, మానవ విలువలు పెరుగుతాయి. అప్పుడే సమాజం సజావుగా కొనసాగుతుంది. సమాజంలో కనిపిస్తున్న అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు విద్య ద్వారానే నిర్మించగలం అన్నారు. ఇంకొక విషయం ఏమిటంటే ఉన్నత విద్య వలన జ్ఞాన సమాజం ఏర్పడుతుంది. సమాజంలో ప్రతి పౌరుడు సభ్యతతో సంస్కారవంతంగా జీవిస్తారు. దీని మూలంగా సమాజంలో శాంతియుతంగా ఉన్నత జీవన ప్రమాణాలతో జీవిస్తారు. ఆరోగ్య స్పృహ ఎక్కువగా వస్తుంది. దీని మూలంగా ప్రభుత్వం వైద్య, ఆరోగ్యం పై పెట్టి బడ్జెట్ ఖర్చు తగ్గుతుంది. అలాగే శాంతిభద్రతలు కూడా చక్కగా ఉండడంతో పోలీసు శాఖపై పెట్టి ఖర్చు కూడా తగ్గుతుంది. ఇలా ఒకదాని పై ఒకటి ప్రత్యక్షంగా, పరోక్షంగా సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి.ఇంజనీరింగ్, ఇతర పీజీ కోర్సులు, మెడిసన్ చదివేవారు, విదేశాలకు వెళ్లి ముఖ్యంగా అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, ఆఫ్రికా, యూరోపియన్, గల్ఫ్ దేశాలకు వెళ్లి ఉద్యోగం లేదా ఉపాధి పొందుతున్నారు. దీని మూలంగా దేశానికి రాష్ట్రానికి విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది. దీని మూలంగా దేశ అభివృద్ధికి చేయూత నిస్తుంది. అంతేగాక చదువు ద్వారా పొందిన జ్ఞానంతో ఆధునిక వ్యవసాయం చేస్తే అధిక ఉత్పత్తి సాదించడానికి వీలు కలుగుతుంది. దీనిమూలంగా ఈ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి.

ఈ సమావేశంలో గుజ్జ సత్యం, నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, పగిళ్ళ సతీశ్, రాజేందర్, కృష్ణుడు, భాస్కర్ ప్రజాపతి, రవి యాదవ్, నరేశ్ గౌడ్, శివ యాదవ్, లింగం ముదిరాజ్ , సంజీవ్ గౌడ్, బాలయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 23 నుంచి ఇంటింటికీ 'తొలి అడుగు' విజయయాత్ర

**● పార్టీ సంస్థాగత కమిటీలు త్వరగా పూర్తి చేయండి..పార్టీ కోసం పని చేసేవారికి చోటు కల్పించండి ● జూలైలో పార్టీ నేతలు, కార్యకర్తలకు నాయకత్వ శిక్షణా శిబిరాలు ● ఎమ్మెల్యేలు రోజూ పార్టీకి కొంత సమయం కేటాయించాలి ●రేపు లక్ష చోట్ల నిర్వహించే యోగా డే సన్నాహక కార్యక్రమంలో పాల్గొనండి ● తల్లికి వందనం నిధులు విడుదలతో సర్వత్రా సంతృప్తి ● వచ్చే వారమే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తాం ● ఒకే నెలలో రెండు సూపర్ - 6 పథకాలు అమలు చేసి చూపిస్తున్నాం ● టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్సో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన

సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ఈ నెల 23 నుంచి నెల రోజుల పాటు కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలు వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

- ఈ కార్యక్రమంలో లీడర్ నుంచి కేడర్ వరకూ ప్రతి ఒక్కరూ విజయయాత్రలో పాల్గొనాలి. ప్రచారం చేసే విషయంలో పోటీ పడాలి.
- మొదటి ఏడాది ఏం చేశామో చెప్పడంతో పాటు దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. మనం ఏడాదిలో సాధించిన విజయాలు తట్టుకోలేకనే ప్రత్యర్థులు మహిళలను అవమానించడంతో పాటు దాడులకు దిగుతున్నారు.
- మహానాడు విజయవంతమైందని సేద తీరొద్దు. పార్టీ సంస్థాగత కమిటీలు పూర్తి చేయాలి. పార్టీ కోసం కష్టపడేవారికి అవకాశం కల్పించాలి. అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని కమిటీల్లో స్థానం కల్పించాలి.
- కుటుంబ సాధికార సారధిలో ఉంటేనే ఎవరికైనా పదవులు వస్తాయి. కార్యకర్తలు ఎప్పుడూ డైనమిక్గా ఉండాలి.
- జూలై నుంచి కార్యకర్తలు, నేతలకు నాయకత్వ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తాం.
- కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతాం. అధికారంలో లేనప్పుడు కార్యకర్తలు చాలా కష్టపడ్డారు. ఎమ్మెల్యేలు కూడా ప్రతి రోజూ పార్టీ కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించాలి. ప్రజలతో నిత్యం కలుపుగోలు తనంతో మెలగాలి.
- రాష్ట్రంలో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం. విశాఖపట్నంలో ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని 5 లక్షల మందితో నిర్వహిస్తున్నాం.
- అదే రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 2.21 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడు రోజులు పాల్గొంటే సర్టిఫికేట్ ఇస్తాం. యోగా జీవితంలో భాగం కావాలి. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజంగా మారడానికే దీనికి శ్రీకారం చుట్టాం.
- ఇది మనందరి కార్యక్రమం. ఏపీని ప్రపంచ పటంలో పెట్టేందుకు చేపట్టిన ఉద్యమం.
- రేపు లక్ష చోట్ల యోగా డే సన్నద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.
- రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే యోగా లాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం.
- ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకం అమలు చేశాం. చెప్పిన మాట ప్రకారం ఎంతమంది ఉన్నా పథకం వర్తింపజేస్తామని చెప్పి ఇచ్చాం.
- నిన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులతో నిర్వహించాల్సిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని అహ్మదాబాద్లో విమానం కూలడంతో రద్దు చేశాం.
- కార్యకర్తలు, నాయకులు ఎన్నికల ముందు సూపర్-6, మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ గురించి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వాటిని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తోంది.
- ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ముఖ్య పథకాలన్నీ ఏడాదిలోపే అమలు చేస్తున్నాం.
- విచ్చలవిడి అప్పులతో గత పాలకులు రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు.
- 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10 వేల కోట్లు తల్లికి వందనం పథకాలు విడుదల చేశాం.
- తల్లుల అకౌంట్లో రూ.13 వేలు, పాఠశాలల అభివృద్ధికి రూ.2 వేలు కేటాయిస్తున్నాం.
- పాఠశాలలు తెరిచేలోపే పథకం అమలు చేస్తామని చెప్పి చేశాం.
- ఒక బిడ్డ ఉన్న తల్లులు 18,55,760 మంది, ఇద్దరు బిడ్డలు ఉన్న తల్లులు 14,55,322 మంది, ముగ్గరు బిడ్డలు ఉన్న తల్లులు 2,10,684 మంది, నలుగురు బిడ్డలు ఉన్న తల్లుల 20,053 మంది ఉన్నారు.
- గత ప్రభుత్వం 42 లక్షల మందికే పథకాన్ని అమలు చేసింది. ఆ ప్రభుత్వం కంటే మన ప్రభుత్వం 25 లక్షల మందికి అదనంగా ఇస్తోంది.
- వారు చేసిన ఖర్చు రూ.5,540 కోట్లు, మన ప్రభుత్వం చేసే ఖర్చు రూ.8,747 కోట్లు. వాళ్ల కంటే ఏడాదికి రూ.3,205 కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నాం.
- తల్లికి వందనం పథకం నిధుల విడుదలపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని వేల కోట్లు ఒక పథకానికిక ఒకేసారి విడుదల చేయడం ఒక చరిత్ర.
- నలుగురు పిల్లలు ఉంటే రూ.13 వేల చొప్పున రూ.52 వేలు వారి అకౌంట్లోకి వెళ్తున్నాయి.
- అయినా బుద్ధి, జ్ఞానం లేకుండా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. నిబంధనలు కూడా మార్చకుండా మెరుగ్గా ఇస్తున్నాం.
- ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను కూటమి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మనం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఇస్తున్నాం. అన్నాక్యాంటీన్ల ద్వారా 4 కోట్ల భోజనాలు సరఫరా చేశాం.
- రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ కింద ఈనెల 20వ తేదిన పథకాన్ని ప్రారంభిస్తున్నాం.' అని సీఎం అన్నారు.
- ఏడాది పాలన పూర్తైన సందర్భంగా టెలీకాన్ఫరెన్సో సీఎం చంద్రబాబుకు నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపాం.

# గుజరాత్ విమాన ప్రమాదంపై టీడీపీ నేత జె.దశరథ్ తీవ్ర దిగ్భ్రాంతి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గుజరాత్ అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో ప్రయాణికులు, స్థానికులు, వైద్య విద్యార్థులు సహా పలువురు మరణించడంతో టిడిపి జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనపై మృతుల కుటుంబాలకు ప్రగాఢ సా నుభూతి తెలియజేస్తూ, ఎక్స్గ్రేషి యా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవా లని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ ఘటన బాధిత కుటుంబాలకు ఆత్మస్థైర్యం కలగాలని, పవిత్రమైన వారి ఆత్మల కు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు ఎస్.కృష్ణ, సత్యం, జె. భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో కుంటుపడిన విద్యావ్యవస్థ

**● వ్యవసాయ రంగం పట్ల నిబద్ధత లేదు ● విద్యావ్యవస్థ పట్ల బాధ్యత లేదు ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి రాష్ట్రంలో వ్యవసాయం మాత్రమే కాదు విద్యా వ్యవస్థ కూడా కుంటుపడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం పట్ల నిబద్ధత లేదని, విద్యావ్యవస్థ పట్ల బాధ్యత లేదని మండిపడ్డారు. వానాకాలం సీజన్ మొదలవుతున్నా రైతుభరోసా అమలు విషయంలో ప్రణాళిక లేదని దుయ్యబట్టారు. పాఠశాలలు ప్రారంభమైనా పాలకులు నిర్లక్ష్యం వీడడం లేదని చెప్పారు. అరకొర రుణమాఫీ, ఆచూకీ లేని రైతు భరోసా, అందని రైతుబీమా, ప్రాజెక్టులు పడావు పడ్డాయని విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పండగలా మారిన వ్యవసాయం, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరోగమనం వైపు పయనిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెయ్యికిపైగా సంక్షేమ గురుకులాల ఏర్పాటుతో ఎవరెస్టు శిఖరం అధిరోహించిన తెలంగాణ విద్యావ్యవస్థ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అవస్థలు ఎదుర్కొంటున్నదని చెప్పారు.

**పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్ :** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డితో మాట్లాడి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి కేటీఆర్ తెలుసుకున్నారు. శస్త్ర చికిత్స అనంతరం తొందరగానే కోలుకుంటున్నట్లుగా కేటీఆర్తో పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి వేగంగా కోలుకుని, త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలో యథావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు. కాగా, రెండు రోజుల క్రితం ఎర్రవల్లి వ్యవసాయ క్షేతంలోని బాత్రూంలో జారిపడటంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎడమ కాలి తొడ ఎముక ఫ్రాక్చర్ అయిన సంగతి తెలిసిందే.

# జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

**● అధికారులను ఆదేశించిన కేంద్ర మంత్రి పెమ్మసాని ● జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం ● పలు అభివృద్ధి పనులపై సమావేశంలో చర్చలో పాల్గొన్న జిల్లా ప్రజాప్రతినిధులు**





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జిల్లాలో గత సంవత్సర కాలంగా చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖలను సమన్వం చేస్తూ ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం సహకారంతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీ ప్రణాళిక ప్రకారం చేపడుతున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ మినీ హాలులో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, నగరపాలక సంస్థ మేయరు కోవెలమూడి రవీంద్ర, శాసనసభ్యులు నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి , నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు తో కలసి జిల్లాలో, నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల స్థితిగతులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అమృత్ రైల్వేస్టేషన్ల పనుల పురోగతి, శంకర్ విలాస్ ఆర్వోబీ, పెనుమాక వద్ద ఆర్ యూ బీ, గుంటూరు నగరపాలక సంస్థలో పలు అభివృద్ధి పనులు, శానిటేషన్, గుంటూరు ఛానల్ విస్తరణ తదితర పనులపై కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అధికారుల నుంచి వివరాలు తెలుసుకొని సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో అమృత స్టేషన్లు క్రింద మంజూరైన గుంటూరు, తెనాలి, మంగళగిరి పనులు వేగవంతం చేయటంతో పాటు, మూడు వంతెనల వద్ద డ్రైనేజీ పనులు, మంగళగిరి నియోజకవర్గంలో మంజూరు చేసిన ఆర్ యూ బీ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ పరిధిలో శానిటేషన్ ను మరింతగా మెరుగుపర్చేలా శాసనసభ్యులను సమన్వయం చేసుకుంటూ నగరపాలక సంస్థ కమిషనర్ , మేయరు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ విధుల్లో అలసత్వం వహించే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. నల్లపాడు వాటర్ ట్యాంకు స్థలం, వల్లూరి వారితోటలోని కార్మిక శాఖ స్థలం అభివృద్ధి నిమిత్తం నగరపాలక సంస్థ కు అప్పగించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో కమర్షియల్ గార్బేజీ తరలింపు ఏజెన్సీల ఎంపికను వెంటనే పూర్తి చేయాలన్నారు.సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వ పాలన ప్రారంభించిన సంవత్సరం కాలంలో జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, కొన్ని పూర్తి చేసామని, మరికొన్ని పనులు మంజూరై వివిధ దశల్లో ఉన్నాయన్నారు.అమృత్ 2.0 పథకం కింద ప్రారంభించిన పనులు త్వరలో టెండర్ దశకు వెళ్లబోతున్నాయని, గోరంట్ల వాటర్ ట్యాంక్ సెంట్రింగ్ పనులు 2-3 నెలల్లో పూర్తి చేసే విధంగా పనులు జరుగుతున్నాయన్నారు. వల్లూరివారితోటలో కార్మికశాఖ స్థలం, నల్లపాడులో వాటర్ ట్యాంకు , నార్ని వెంకటేశ్వరరావు ఆడిటోరియం పనులు కూడా పురోగతి దిశగా నడుస్తున్నాయన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసి పనులు ప్రారంభించేలా చర్చించటం జరిగిందన్నారు. ప్రజల సంతృప్తి స్థాయి మరింతగా పెంచేలా పిర్యాదుల పరిష్కారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించి సూచనలు అందించామన్నారు. అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం ప్రయాణికులు మరణించటం చాలా భాధకరమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర పౌర విమాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన నాయుడుకు చర్యలు తీసుకునే సమర్థత ఉందన్నారు.శాసనసభ్యులు గళ్ళా మాధవి మాట్లాడుతూ జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రి అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పనులు నిర్దేశిత సమయంలో పూర్తి అయ్యేలా కృషి చేస్తున్నారన్నారు. నగరంలో శానిటేషన్ మరింత మెరుగు పర్చేందుకు అధికారులతో పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించి చేపట్టాల్సిన పనులపై కార్యచరణ ప్రణాళికను రూపొందించటం జరిగిందన్నారు. ప్రజప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, అధికారులు సమన్వయం, సమిష్టి కృషితో అభివృద్ధి పనులు , సమస్యలను నూరు శాతం పరిష్కరం చేసి ప్రజలకు మంచి ప్రభుత్వ పాలనను అందించటం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, డిప్యూటీ మేయరు సజీలా, అర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాసమూర్తి, నగరపాలక సంస్థ ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, పంచాయితీ రాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఎస్ఈ డి శ్రీనివాస్, జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణశ్రీ, రైల్వే డివిజన్ డిప్యూటీ చీఫ్ ఇంజనీరు ఎంఆర్ నోయల్, ట్రాఫిక్ డీఎస్పీ రమేష్, ట్రాఫిక్ సీఐ అశోక్ , , ఆర్డీఓ శ్రీనివాసరావు, విద్యుత్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు బిసిఐఎఫ్ సదస్సు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బిఎస్ఐఎఫ్ సదస్సు నిర్వహిస్తున్నట్లు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు కే.వీ. గౌడ్ తెలిపారు. శ్రీకాంతాచారి ప్రాంగణం టి ఎన్ జి ఓ భవన్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, న్యూ ప్రకాశం బజార్, నలగొండలో జరుగుతుందని తెలిపారు.శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సదస్సు కొనసాగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం (బి సి ఐ ఎఫ్) చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు హాజరవుతారని తెలిపారు. బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు సాధించుటకు జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. బీసీలు - అన్యాయాలు, ప్రధాన రంగాలలో జరుగుతున్న అన్యాయాలపై సమగ్రమైన అవగాహన కల్పించుట మన వాటా సాధించడానికి కార్యాచరణ జరుగుతుందన్నారు. బీసీలు - ఆత్మగౌరవం అంశంపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించే కార్యక్రమ కార్యాచరణ ప్రకటన చేస్తామన్నారు. బీసీలు - రాజ్యాధికారం సాధించడానికి క్షేత్రస్థాయిలో పనిచేసే బి సి ఐ ఎఫ్ నల్గొండ జిల్లా బాధ్యుల నియామకం ప్రకటన విడుదల చేస్తామన్నారు.

ఈ సదస్సులో జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాల నుండి ఉత్సాహవంతులైన యువ నాయకులు అందరూ రాజకీయ పార్టీలు, సంఘాలకు అతీతంగా స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసి భవిష్యత్ కార్యాచరణను సంఘటితశక్తిగా మార్చుకుంటూ ముందుకు వెళ్తామన్నారు.

సూర్య
హైదరాబాద్
శనివారం
14 జూన్ 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్

## వేడుకను విజయంవంతం చేయాలి

కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్సను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్స్ ఇవ్వనున్నారు. ఇటీవల విజేతల జాబితాను కూడా ప్రటించారు. అపూర్వ వేడుక కోసం హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జూన్14న అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుకను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వం అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకోవడం పట్ల అవార్డుల విజేతలు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోకమంతా తరలి రాబోతున్నారు. తప్పకుండా జూన్ 14న హైటెక్స్ వేడుక తారల తళుకులతో ప్రకాశవంతం కాబోతుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ " ఈ నెల 14న హైటెక్స్ వేదికగా తెలంగాణ గద్దరు అవార్డుల వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది. 14 సంవత్సరాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం చేయాలసిన బాధ్యత సినీ పరిశ్రమపై కూడా ఉంది. ఆ రోజు కార్యక్రమానికి ఐ అండ్ పీఆర్ ద్వారా లైవ్ ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఈవెంట్ అందరికి రీచ్ అవ్వాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది. సాయంత్రం ఆరు గంటలకు ఈ వేడుక ప్రారంభం కానుంది. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల్లో ప్రతి ఏడాది నుంచి మూడు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి వాటికి ఈ వేడుకలో అవార్డులు అందిస్తున్నాం. ప్రతి సంవత్సరానికి సంబంధించి ఎంపికైన మూడు ఉత్తమ చిత్రాలకు పనిచేసిన హీరో, హీరోయిన్, దర్శకుడు, నిర్మాతలకు అందిస్తున్నాం. ఈ వేడుకను తెలుగు సినీ పరిశ్రమలోని అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను" అన్నారు.



## గేదెలరాజు కాకినాడ తాలూకా "ఫస్ట్‌లుక్...

సంగీత దర్శకుడు, నటుడు, సింగర్ రఘు కుంచే టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం 'గేదెల రాజు' కాకినాడ తాలూకా '. "చూస్తే ఒకటే నిజం చూడకపోతే వంద అనుమానాలు" అనే ఒక నిజాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు చిత్రయూనిట్. రఘు జన్మదినం సందర్భంగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్‌లో ఎంతో ఫెరోషియస్‌గా కనిపిస్తున్నారాయన. మోటూరి టాకీస్ పతాకంపై రఘు కుంచే సమర్పిస్తున్న ఈ చిత్రానికి చైతన్య మోటూరి దర్శకత్వం వహించారు. రవిఆనంద్ చిన్నిబిల్లి, రామచంద్రం, శ్రావ్య, వికాశ్, మౌనిక తదితరులు నటించారు.



## కంటెంట్ ఈజ్ కింగ్ "వైల్డ్ బ్రీత్" ప్రూవ్ చేస్తుంది

కంటెంట్ బాగుంటే చిన్న చిత్రాలు కూడా మంచి సక్సెస్ అందుకుంటాయని, హీరోలు అవసరం లేదని అన్నారు ప్రముఖ నటుడు శివాజీ రాజా. రేవు వంటి మంచి మూవీని నిర్మించిన ప్రొడక్షన్ హౌస్ సంహిత్ ఎంటర్ టైన్ మెంట్స్ లో మరో ఇంట్రెస్టింగ్ మూవీ వైల్డ్ బ్రీత్ ను ఈ



రోజు యంగ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు పుట్టినరోజు సందర్భంగా అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి హరినాథ్ పులి దర్శకత్వం వహిస్తున్నారు. డా.మురళీ చంద్ గింజుపల్లితో కలిసి పర్వతనేని రాంబాబు నిర్మిస్తున్నారు. వైల్డ్ బ్రీత్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ నటుడు శివాజీ రాజా చేతుల మీదుగా లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రసన్నకుమార్ అతిథులుగా హాజరయ్యారు. పలువురు పాత్రికేయ మిత్రుల సమక్షంలో వైల్డ్ బ్రీత్ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ కార్యక్రమం సందడిగా జరిగింది. ఈ కార్యక్రమంలో నటుడు శివాజీ రాజా మాట్లాడుతూ - నాకు ఎంతో సన్నిహితులైన మీడియా మిత్రులు ఉన్నారు. నేను కెరీర్ ప్రారంభం నుంచీ వారితో స్నేహం చేస్తున్నా. అలాంటి మీడియా మిత్రుల్లో ఒకరైన పర్వతనేని రాంబాబు నిర్మాతగా వైల్డ్ బ్రీత్ సినిమా చేస్తుండటం సంతోషంగా ఉంది. ఈ మధ్య కంటెంట్ ఉన్న చిన్న చిత్రాలెన్నో విజయాలు సాధిస్తున్నాయి. వైల్డ్ బ్రీత్ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా బాగున్నాయి. పర్వతనేని రాంబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ ఆయన నిర్మాతగా ఎన్నో చిత్రాలు చేయాలని కోరుకుంటున్నా. అలాగే దర్శకుడు హరినాథ్ పులి మంచి పేరు తెచ్చుకోవాలి. స్టార్స్ అవసరం లేదు. స్టార్స్ వెంట పడటం కాదు కథ బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు అన్నారు.

## టీజర్ వచ్చేస్తోంది "డ్యూడ్"

మల్టీ టాలెంటెడ్ తేజ్ నటిస్తూ కన్నడ - తెలుగు - మలయాళ భాషల్లో దర్శకత్వం వహిస్తున్న త్రిభాషా చిత్రం "డ్యూడ్". ఫుట్ బాల్ నేపథ్యంలో బలమైన భావోద్వేగాలతో సాగే ఈ చిత్రాన్ని ఫుట్ బాల్ ప్రేమికుడైన స్వర్గీయ కన్నడ సూపర్ స్టార్ పునీత్ రాజ్ కుమార్ కు అంకితం చేస్తున్నారు. 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న "డ్యూడ్" చిత్రం టీజర్ త్వరలో విడుదల చేయనున్నారు. హీరో కమ్ డైరెక్టర్ తేజ్ మాట్లాడుతూ... "హీరోగా, డైరెక్టర్ గా 'డ్యూడ్" చిత్రం ఔట్ ఫుట్ పట్ల చాలా హ్యాపీగా ఉన్నాను. రష్ చూసుకుంటుంటేనే చాలా ఎగ్జైటింగ్ గా ఉంది. ఎప్పుడెప్పుడు ఆడియన్స్ తో కలిసి థియేటర్స్ లో సినిమా చూసుకుంటామా అని చాలా ఆత్రంగా ఉంది. సినిమా ఇంత బాగా రావడానికి కారకులైన నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. త్వరలో టీజర్ రిలీజ్ చేసి, అప్పటి నుంచి ప్రచార కార్యమాలు ముమ్మరం చేస్తాం" అని అన్నారు. రంగాయన రఘు ఫుట్ బాల్ కోచ్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఇదే ఏడాదిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ఏక కాలంలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



# ఊహించని కాంబో...?

అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. త్రివిక్రమ్ డైరెక్షన్‌లో మైథలాజికల్ ఫిల్మ్ చేయాల్సి ఉండగా.. అది జూనియర్ ఎన్టీఆర్ చేతికి వెళ్ళిపోయింది. దీంతో అట్లీ తర్వాత బన్నీ ఏ దర్శకుడితో చేతులు కలుపుతాడనే ఆసక్తి నెలకొంది. రీసెంట్ గా ప్రశాంత్ నీల్ పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఇప్పుడు అనూహ్యంగా మలయాళ దర్శకుడు బాసిల్ జోసెఫ్ పేరు తెరపైకి వచ్చింది. మలయాళ సినీ పరిశ్రమలో ప్రతిభగల దర్శకుడు, నటుడిగా పేరు పొందాడు బాసిల్ జోసెఫ్. ఆయన దర్శకత్వంలో 'కుంజిరామాయణం', 'గోధా', 'మిన్నల్ మురళి' సినిమాలు వచ్చాయి. వీటిలో 'మిన్నల్ మురళి' వివిధ భాషల ప్రేక్షకులకు చేరువై.. దర్శకుడిగా ఎంతో పేరు తెచ్చి పెట్టింది. ఇక నటుడిగానూ బాసిల్ జోసెఫ్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. ఆయన నటించిన పలు సినిమాలు తెలుగులోకి డబ్ అయ్యి, విశేష ఆదరణ పొందాయి. 'జయ జయ జయ జయ హే', 'గురువాయూర్ అంబలనా డయిల్', 'సూక్ష్మదర్శిని' వంటి సినిమాలు నటుడిగా మంచి పేరు తెచ్చి పెట్టాయి. యాక్టర్ గా ఫుల్ బిజీ అయిపోయిన బాసిల్ జోసెఫ్.. నాలుగేళ్లుగా డైరెక్షన్ జోలికి పోలేదు. అలాంటిది ఇప్పుడు ఏకంగా అల్లు అర్జున్ ను డైరెక్ట్ చేయబోతున్నాడనే వార్త ఆసక్తికరంగా మారింది. బాసిల్ జోసెఫ్ చెప్పిన కథకు ఇంప్రెస్ అయిన అల్లు అర్జున్.. ఆయన డైరెక్షన్ లో సినిమా చేయడానికి ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. ఇది గీతా ఆర్ట్స్ బ్యానర్ లో భారీ తెరకెక్కనుందని సమాచారం. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది అంటున్నారు.



## DD నెక్స్‌ట్ లెవల్ స్ట్రీమింగ్



జీ5లో హర్రర్-కామెడీ జానర్‌లో తెరకెక్కిన 'డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవల్' జూన్ 13న ప్రీమియర్ కావడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఈ చిత్రంపై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలి సిందే. ట్రైలర్, ప్రమో షనల్ కంటెంట్ సోషల్ మీడియాలో అద్భుత మైన స్పందనను దక్కిం చుకున్నాయి. ఈ చిత్రంలోని కామెడీ, హారర్ ఎలిమెంట్స్ ఇప్పటికే థియేటర్లో ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. సంతానం, సెల్వరాఘవన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, గీతిక తివారీ నటించిన ఈ చిత్రం ఇక ఇప్పుడు జీ5లోకి రాబోతోంది. %ణణ% నెక్స్‌ట్ లెవల్ జూన్ 13 నుండి జీ5లో ప్రత్యేకంగా ప్రసారం కానుంది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషలలో ఈ చిత్రాన్ని చూడొచ్చు. డెవిల్స్ డబుల్: నెక్స్ట్ లెవల్ కథ అంతా కూడా సినీ విమర్శకుడు కిస్సా (సంతానం) చుట్టూ తిరుగుతుంది. అతను అసాధారణ దర్శకుడు హిచ్‌కాక్ ఇరుధయరాజ్ (సెల్వరాఘవన్) ప్రైవేట్ స్క్రీనింగ్‌లోకి రావడం, అక్కడే చిత్రంలో ఇరుక్కుపోయి బయటకు వచ్చేందుకు ప్రయత్నించడం వంటి కామెడీ, హారర్ అంశాలతో అద్యంతం వినోద భరితంగా సాగుతుంది. కిస్సా తనకు దొరికిన ఆధారాలను డీకోడ్ చేస్తూ బయటకు ఎలా వచ్చారన్నదే ఆసక్తికరంగా సాగుతుంది. జూన్ 13 నుండి జీలో ప్రత్యేకంగా 'DD నెక్స్ట్ లెవల్' ప్రసారం కానుంది. అందరూ తప్పకుండా వీక్షించి ఎంజాయ్ చేయండి.

## కరిష్మాకపూర్ మాజీ భర్త గుండెపోటుతో మృతి

బాలీవుడ్ నటి కరిష్మా కపూర్ మాజీ భర్త సంజయ్ కపూర్ ఇంగ్లాండ్‌లో గుండెపోటుతో 53 ఏళ్ల వయసులో మరణించారు. పోలో ఆడుతుండగా ఆయనకు గుండెపోటుకు గురయ్యారు. ఆట సమయంలో సంజయ్ అకస్మాత్తుగా నేలపై పడిపోయాడని సమాచారం. ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించారు. కానీ వైద్యులు అతడిని కాపాడలేకపోయారు. ఆయన అంత్యక్రియల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. కరిష్మా తర్వాత ప్రియా సచ్‌దేవ్‌ను వివాహం చేసుకున్న సంజయ్ కరిష్మా కపూర్, సంజయ్ కపూర్ 2003 సంవత్సరంలో వివాహం చేసుకున్నారు. వారు 2016 సంవత్సరంలో విడాకులు తీసుకున్నారు. ఈ వివాహం నుంచి వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూతురు సమైరా, కుమారుడు కియాన్ ఉన్నారు.



కరిష్మాతో విడాకుల తర్వాత 2017 సంవత్సరంలో ఆయన మోడల్ ప్రియా సచ్‌దేవ్‌ను వివాహం చేసుకున్నారు. వారికి కూడా అజారియస్ అనే కుమారుడు ఉన్నాడు. సంజయ్‌తోప్రియాకు కూడా రెండో వివాహమే. ఆమెకు మొదటి వివాహం నుంచి సఫీరా అనే కుమార్తె ఉంది. ఆమె మొదటి వివాహం విక్రమ్ చత్వాల్‌తో జరిగింది. నటుడు, రచయిత సుహైల్ సేథ్ ఒక పోస్టులో సంజయ్ కపూర్ మరణ వార్తను ధ్రువీకరిస్తూ విచారం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో సంజయ్ మరణ వార్త నేపథ్యంలో ప్రజలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. సంజయ్ కపూర్ ఒక ప్రసిద్ధ వ్యాపారవేత్త. ఆయన పోలో ఆటను చాలా ఇష్టపడేవాడు.

## 'మార్గన్' తెలుగు హక్కుల్ని దక్కించుకున్న ఏషియన్ సురేష్

హీరోగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, పాటల రచయితగా, ఎడిటర్‌గా ఇలా మల్టీ టాలెంటెడ్ అయిన విజయ్ ఆంటోని ఎప్పుడూ ఆడియెన్స్‌ను కొత్త పాయింట్‌తో ఆశ్చర్యపరుస్తూనే ఉంటారు. ఆయన నటిస్తూ, నిర్మించిన నూతన చిత్రం 'మార్గన్'. లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్ పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. మర్డర్ మిస్టరీ-క్రైమ్ థ్రిల్లర్ గా రాబోతున్న ఈ మూవీని జూన్ 27న విడుదల చేస్తున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ ఆంటోని మేనల్లుడు అజయ్ ధీషన్ విలన్‌గా పరిచయం అవుతున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. మళ్లీ విజయ్ ఆంటోని ఓ డిఫరెంట్ కాన్సెప్ట్, కొత్త పాయింట్‌ను టచ్ చేశారని ట్రైలర్ చూస్తేనే అర్థం అవు తోంది. ఇక ఇలాంటి కొత్త కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాల్ని అందించడంలో సురేష్ ప్రొడక్షన్స్ ముందుంటుందన్న సంగతి తెలిసిందే. 'మార్గన్' మీదున్న నమ్మకంతో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ సురేష్ బాబు ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చారు. జూన్ 27న ఈ చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏసియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ మేరకు హీరో, నిర్మాత విజయ్ ఆంటోని సురేష్ ప్రొడక్షన్స్ అధినేత సురేష్ బాబు కలిసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్ సాగర్, అజయ్ ధీషన్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి, అంతగారం నటరాజన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



## సింగిల్ స్క్రీన్‌లపై రీ రిలీజ్‌లు

ఓటీటీల పరిధి పెరగడం, ఓటీటీల సందడి మొదలు కావడంతో థియేటర్లకు వెళ్లే వారి సంఖ్య తగ్గుతుంది. టికెట్ల రేట్లు విపరీతంగా పెరగడం కూడా ఒక కారణంగా చెప్పుకోవచ్చు. సింగిల్ స్క్రీన్ థియేటర్లు అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కరోనా సమయం నుంచి ఇండియాలో థియేటర్ల పరిస్థితి దిగజారి పోయింది. వేలాది థియేటర్లు మూత పడ్డాయి, కొన్ని ఫంక్షన్ హాల్లు కాగా, కొన్ని కాంప్లెక్స్‌లు అయ్యాయి. చాలా చోట్ల పాత జ్ఞాపకాలు నెమరువేసుకునే విధంగా మూతపడి ఉన్నాయి. అవి ఓపెన్ కాకపోతాయా అని ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. సగటు చిన్న పట్టణాల్లో సింగిల్ స్క్రీన్ థియేటర్లు వారంలో ఒకటి రెండు రోజులు మాత్రమే జనంతో కనిపిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా థియేటర్లు ఉండేవి. కానీ వాటి పరిస్థితి కూడా దారుణంగా ఉంది. పెద్దగా సినిమాలు రావడం లేదు, వచ్చిన సినిమాలు ఆకట్టుకోవడం లేదు. అంత రేటు పెట్టి థియేటర్‌లో చూసే బదులు నాలుగు వారాల్లో ఓటీటీలో వస్తుంది కదా వెయిట్ చేద్దాం అనుకునే వారు చాలా మంది ఉన్నారు. అందుకే థియేటర్లకు జనాలు రావడం లేదు. ఈ సమయంలో థియేటర్లు మూత పడుతున్నారు. గత వారం వచ్చిన సినిమాలు పెద్దగా ఆడిందే లేదు, ఈ వారం వచ్చిన సినిమాలు కూడా జనాల్లో కనీసం నోటెడ్ కాలేదు. ఈ వారం వీరమల్లు వస్తుందనే ఉద్దేశంతో పెద్ద సినిమాలు వెనక్కి తగ్గాయి. దాంతో ఈ వారం డ్రై గా మారింది. ఈవారం కొత్త సినిమాలు లేకున్నా పాత సినిమాలు ఒకింత సింగిల్ స్క్రీన్ థియేటర్లను రక్షిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ 'తొలిప్రేమ', రవితేజ 'వెంకీ' సినిమాలతో పాటు అందాల రాక్షసి సినిమా సైతం ఈ వారం రీ రిలీజ్ అయ్యాయి. హైదరాబాద్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల ఈ సినిమాలు సందడి చేస్తున్నాయి. కొత్త



సినిమాలు లేకపోవడంతో ఈ పాత సినిమాలే ఈ వారం మొత్తం సింగిల్ స్క్రీన్ థియేటర్లను రక్షించాల్సి ఉంది. ముందు ముందు కూడా పెద్ద హీరోల సినిమాలు చాలా వరకు రీ రిలీజ్‌కు రెడీ అవుతున్నాయి. కనుక సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఊపిరి పీల్చుకుంటున్నాయి. ఇతర భాషల్లో రీ రిలీజ్‌లు ఎక్కువ లేకపోవడంతో అక్కడ సింగిల్ స్క్రీన్ థియేటర్ల పరిస్థితి దారుణంగా ఉంది. ఇక ఈ వారం విడుదల అయిన పవన్ కళ్యాణ్ తొలిప్రేమ సినిమాకు మంచి బుకింగ్స్ నమోదు అయ్యాయి. ముఖ్యంగా సినిమాలోని లవ్ స్టోరీని ఇష్టపడే వారు ఈ సినిమాను ఎన్ని సార్లు అయినా థియేటర్‌లో చూసేందుకు సిద్ధంగా ఉంటారు. పవన్ ఇమేజ్‌ను ఎప్పటికీ ఆకాశమే హద్దు అన్నట్లుగా ఉంచే సినిమా ఇది అని అభిమానులు అంటూ ఉంటారు. ఇక వెంకీ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ సినిమాల్లో ఇది ఒకటి, తెలుగు కామెడీ సినిమాల టాప్ జాబిత తీస్తే కచ్చితంగా వెంకీ ఉంటుంది. శ్రీను వైట్ల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఇప్పటికీ ప్రేక్షకులను నవ్విస్తూనే ఉంటుంది. అందుకే రీ రిలీజ్‌కి మంచి స్పందన వచ్చింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044